

2021 జూలై 30న తుమ్మెడం గ్రామంలో కా. లక్ముదాద, కా. దామదాద, కా. బుద్రిదీదీ, కా. శంకర్, కా. శ్రీను, కా. సుధీర్, కా. జోగాల్, కా. సుక్కాల్, కా. బాదిరావు, కా. రాజే, కా. లలిత కా. లక్మాల్, కా. ప్రభాకర్, కా. విజేందర్ పేర్లతో అమరవీరుల స్థూప ఆవిష్కరణ జరిగింది.

# తెలంగాణ విప్లవోద్యమం - పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తున్న క్రమంలో సమాధాన్- ప్రహార్ దాడిలో మరణించిన అమరవీరుల జీవిత చరిత్రలు



కా. దూది దేవాల్



కా. కోవాసీ జోగాలు



కా. రామాల్



కా. జోగాలు



కా. సుక్కాలు



కా. బాదిరావు



కా. రాజె



కా. లలిత



కా. మడకం లక్మాల్



కా. విజేందర్




కా. ఐతు

కా. మేర మల్లేషం



కా. అలెం కిరణ్


కా. జగదిరావు




కా. దేవేందర్

కా. వేలాద్రి

ప్రజా విముక్తి ప్రచురణ







మా తరాల నెత్తురంత
బీళ్ళలో నీళ్ళయినది
బిడ్డలారా! ఈ గడ్డన
మీ రొడ్డిన రక్తమింక
ఇంకనివ్వం నేలలోన
ఎగరేస్తా ఎర్రజెండా
పరిచినది పంచెకాదు
కడుపుకోత పేగులురా
ఒడిసి పట్టి మీ త్యాగం
మీ తరాని కందిస్తాం!

9. దిగజారే వాళ్లను చూసీ
దిగులు చెందలేదమ్మ
ఒరిగిపోయిన వీరుల జూసీ
బాధ్యతెంతో పెంచుకున్నాడే
దోపుటోలు ఎవరైనా గానీ
చీల్చి చెండా డాడమ్మ
క్రమశిక్షణలో, కమ్యూనిస్టుగా
ఉన్నత స్థాయికి ఎదిగాడమ్మ ॥వెన్నెలా॥

10. దళ సభ్యుడుగా మొదలయ్యి
సైన్యానికి నాయకుడయ్యే
కార్యకర్తగా మొదలయ్యి
కేంద్ర కమిటి మెంబరయ్యే
పార్టీకి వందల మందిని
భర్తీజేసి నడిపించాడే
ఆటుపోటులను గెలుపోటములను
విప్లవ శక్తిలో ఎదురుకున్నడే ॥వెన్నెలా॥



# అమరువీరుల రక్తంతో ఎరుపెక్కిన బాటే విప్లవపు బాట

"ఎక్కడ పోరాటం ఉందో అక్కడ త్యాగం ఉంది. మరణమనేది సామాన్యమైన ఘటన. మన ముందు ప్రజల అవసరాలు, బాధలు పర్చుకొని ఉన్నాయి. మన హృదయాల్లో ఇవి స్పందిస్తున్నవి. మనం ప్రజల కొరకు చనిపోయినపుడు మన చావు సార్థకమవుతుంది." అన్నాడు కా. మావో.

ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించిన అమరవీరులు పీడిత ప్రజల హృదయాల్లో సదా జీవించి ఉంటారు. దోపిడి, పీడనలకు తావులేని సమసమాజాన్ని నిర్మించే బృహత్తర కర్తవ్యంతో వారు పీడిత ప్రజల పోరాటాలకు ఉత్తేజకరంగానూ, ప్రేరణగానూ నిలిచే ఉంటారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమంలో వేలాది మంది విప్లవకారులు తమ నెత్తురు చిందించి అపూర్వమైన చరిత్రను సృష్టించారు. 1978 నుండి 2019 వరకు తెలంగాణ ప్రాంతంలో శత్రు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ–విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్న క్రమంలో–వందలాది మంది కామ్రేడ్స్ అమరత్వం చెందారు. ఈ అమరవీరుల జీవిత చరిత్ర పుస్తకాలు ప్రచురింపబడ్డాయి.

భాతరదేశ వ్యాప్త విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంలో భాగంగా తెలంగాణ ప్రాంతంలో కూడా "సమాధాన్–ప్రహర్" వ్యూహాత్మక దాడి బహుముఖంగా కొనసాగుతుంది. తెలంగాణ ప్రాంతంలో ఎల్ఐసీ ఆపరేషన్స్ అన్వయింపు చూస్తే అభివృద్ధి దశలో ఉంది. మావోయిస్టు రహితం చేసే లక్ష్యంతో పూర్తి విజయం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక దాడి పథకాలు రూపొందిస్తున్నది. రాష్ట్రంలో పాలకవర్గ పార్టీలపై ప్రజల్లో కసిరగులుతూ ఉంటే, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దళాలు తెలంగాణలో క్రీయాశీలకంగా పనికి పూనుకున్నాయి. పార్టీ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు పార్టీ పట్ల ఆకర్షితులు కావడం గమనించిన టీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ దళాలను అడ్డుకోవడానికి తీవ్రమైన నిర్బంధకాండకు దిగింది.

ఈ సంవత్సర కాలంలో (2020 జనవరి నుండి 2021 జనవరి వరకు) టీఆర్ఎస్ ప్రభుత్వం శత్రు నిర్బంధాన్ని తీవ్రతరం చేసింది. కమ్యూనికేషన్ ఇంటలిజెన్సీ పెంచుకుంటూ

బలోపేతం చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో విప్లవోద్యమం పునర్‌నిర్మాణం కాకుండా అడ్డుకోవడానికి వేలాది శత్రు సాయుధబలగాలను మోహరించి దళాలను, నాయకత్వాన్ని దెబ్బకొట్టడానికి సమాచార ఆధారిత దాడులను కొనసాగించారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీం-అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో శత్రువు నిరంతరం కూంబింగ్స్ నిర్వహించాడు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విప్లవోద్యమ ప్రాంతంలో తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ పోలీసుల ద్వారా నిరంతరం పెద్ద ఎత్తున దాడులు కొనసాగించారు. అందులో భాగంగానే ఎన్‌కౌంటర్లు, బూటకపు ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, దుష్ప్రచారం, బలగాల మోహరింపులు, సంయుక్త ఆపరేషన్లు, ఏరియాడామినేషన్లు, సంస్కరణలు, రోడ్ల నిర్మాణాలు, కమ్యూనికేషన్ విస్తరణ, విషప్రయోగం చేయడం. అనేక రకాల అణిచివేత పద్ధతులను అమలు చేసాడు.

ఈ సంవత్సర కాలంలో బూటకపు ఎన్‌కౌంటర్స్, ఎన్‌కౌంటర్స్, విషప్రయోగం, అనారోగ్యాలతో మరణించిన వారి అమరవీరుల జీవిత చరిత్రలను కలిపి ఒక బుక్‌లెట్ తీసుకు వస్తున్నాం.

శత్రువు ఫాసిస్టు నిర్బంధంలో తమ ప్రాణాలకు తెగించి పోరాడుతున్న పార్టీ శ్రేణుల నుండి ఈ అనుభవాలు పార్టీకి వచ్చాయి. నిత్య నిర్బంధంలో కూడా పార్టీతో చేయి చేయి కలిపి నడుస్తున్న ప్రజల నుండి అనుభవాలు వచ్చాయి.

తమ ప్రాణాలను ధారపోసి శత్రువుతో మరింత దీటుగా పోరాడే ధైర్యాన్ని, అనుభవాలను అందించిన అమరుల జీవితాలను అధ్యయనం చేస్తూ- "సమాధాన్-ప్రహార్" దాడిని ఎదుర్కొందాం!

అంతిమ లక్ష్యం వరకూ అవిశ్రాంతంగా పోరాడుదామని ప్రతిజ్ఞ చేద్దాం!

అదే అమరులకు అర్పించే నిజమైన నివాళి!

**విప్లవాభివందనాలతో,**
**తెలంగాణ రాష్ట్ర కమిటీ,**
**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు).**

**తేది: సెప్టెంబర్, 2021**



పార్టీ నభివృద్ధిజేశాడమ్మ ॥వెన్నెలా॥

7. జల్ జంగల్ జమీను కోసం
అలుపెరుగని పోరునడిపే
అడవిపైన సర్వహక్కులు
అడవి బిడ్డల కప్పగించెనే
వేలా ఎకరాల భూములు
ఆదివాసి ప్రజలకు పంచే
శత్రుమూకలా నెదిరించే
సాహసమూ నేర్పినాడే
జనతన సర్కారులతోనీ
ప్రజారాజ్యమూ నడిపీనాడే ॥వెన్నెలా॥

8. ప్రత్యేకా తెలంగాణకు
ప్రత్యేక పోరునడిపినే
ప్రజాస్వామ్యా పోరాటాన్ని
వర్గ పోరుకు జోడించాడే
విద్యార్థి మేధావులను
డాక్టర్లను లాయర్లను
మహిళా సంఘాలకు చెప్పి
విప్లవ మార్గంలో నడిపే
ప్రజాఉద్యమ శక్తులెందరినో
పార్టీ వెలుగులో నడిపించాడే ॥వెన్నెలా॥

ఎన్‌డీ గ్రూపు దళము
ప్రజలను వేధిస్తూఉంటే
ప్రశ్నించిన నారాయణను
హత్య జేయా దాడిజరిపితే
దాడి నుండి తప్పించుకునీ
పీపుల్స్‌వార్ దళములో చేరే ॥ వెన్నెలా ॥

5. నెక్కొండ దళములోనా
నిప్పురవ్వలా రగిలాడే
మిల్ట్రీ విన్యాసాలన్నీ
మహాగొప్పగా నేర్చాడే
నీళ్లల్లో చేపమాదిరీ
ప్రజలతో పెనవేసుకున్నాడే
ప్రజాయుద్ధముకు పల్లవిపాటై
ప్రజలకు ముద్దులు బిడ్డయ్యాడే ॥ వెన్నెలా ॥

6. మార్క్సిజము, లెనినిజము
మావోయిజం నేర్చుకున్నాడే
దీర్ఘకాల ప్రజాయుద్ధము
మన గెరిల్లా యుద్ధమన్నాడే
గెరిల్లా జోనులో, గెరిల్లా బేసులు
విముక్తి ప్రాంత లక్ష్యమన్నాడే
ఐక్యసంఘటన ప్రజాసైన్యములో



# తెలంగాణ విప్లవోద్యమం–పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తున్న క్రమంలో సమాధాన్–ప్రహార్ దాడిలో మరణించిన అమరవీరుల జీవిత చరిత్రలు

(2020 జనవరి-2021 జనవరి)

## ధైర్య సాహసాలకు పెట్టిన పేరు కామ్రేడ్ శంకర్

కామ్రేడ్ శంకర్ అనారోగ్యం తీవ్రం కావటంతో, తప్పనిసరి పరిస్థితుల్లో ట్రీట్‌మెంట్ కోసం హాస్పటల్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో శత్రువు పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి, సెప్టెంబర్ 3వ తేదిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, దేవర్ల గూడెం గ్రామ సమీపాన టీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్లో హత్య చేశారు.


కామ్రేడ్ దూది దేవాల్

కామ్రేడ్ శంకర్‌కు ప్రేమతో తల్లిదండ్రులు పెట్టుకున్న పేరు దూది దేవాల్. సుక్మా జిల్లా, కుంట ఏరియా, అర్లపల్లి గ్రామంలో కా. శంకర్ కుటుంబం పోషణ కోసం వ్యవసాయం చేస్తూ, మిలీషియాలో ఉంటూ చాలా చురుకుగా పని చేసేవాడు. పార్టీలో పూర్తి కాలం పని చేయడానికి 2012 జూన్‌లో రిక్రూట్ అయ్యాడు. దళంలో రిక్రూట్ అయిన 6 నెలల తర్వాత 2013లో పార్టీ నిర్ణయం మేరకు తెలంగాణ ప్రాంతానికి బదిలీ అయ్యాడు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శికి గార్డ్‌గా నియమించడం జరిగింది. 2013 నుండి 2019 వరకు గార్డ్‌గా ఉన్నాడు. గార్డ్‌గా ఉంటూనే అన్ని యుద్ధ విద్యలు నేర్చుకుంటూ,

క్రమశిక్షణగా పని చేసేవాడు. కా. శంకర్ ఏసీఎంగా ప్రమోట్ అయ్యి, దళం డిప్యూటీ కమాండర్‌గా ఉంటూ ఎంతో చొరవతో పనులు నిర్వహించేవాడు. దళంలో క్రమశిక్షణకు, ధైర్యసాహసాలకు కా. శంకర్‌కు పెట్టింది పేరు.

కామ్రేడ్ శంకర్ ఇంటి వద్ద 3వ తరగతి వరకు చదువుకున్నాడు. ఆ కొద్ది పాటి చదువుతోనే పట్టుదలతో దళంలో గార్డ్‌గా ఉంటూనే తెలుగు, ఇంగ్లీష్ భాషలు నేర్చుకున్నాడు. తను నేర్చుకుంటూ దళంలోని కామ్రేడ్స్‌కు చదువు నేర్పేవాడు. కామ్రేడ్ శంకర్ తన తెలివి తేటలతో కమ్యూనికేషన్ పనిలో మంచి పట్టును సాధించాడు. తనకు అనారోగ్య సమస్య ఉన్నప్పటికి నేను ఈ పని చేయలేను అని ఏ రోజు చెప్పలేదు. కామ్రేడ్ శంకర్ గార్డుగా ఎంతో బాధ్యతగా, అలర్ట్‌గా ఉంటూ నాయకత్వానికి రక్షణ కవచంగా ఉండేవాడు. బొట్టెం, తదితర ఫైరింగ్‌లలో ముందు వరుసలో ఉండి శత్రువుపై ఫైరింగ్ చేస్తూ, నాయకత్వానికి రక్షణ కల్పిస్తూ వీరోచితంగా పోరాడినాడు. ఇతర బాధ్యులు, సంఘాల నాయకులు, దళం వద్దకు వచ్చినప్పుడు వాళ్ళకు రక్షణ కల్పిస్తూ వాళ్ళతో విధేయంగా, గౌరవంగా ఉండేవాడు. దానితో వాళ్ళంత కామ్రేడ్ శంకర్ బాధ్యతగా ఉండడం గుర్తించి ఎంతో మెచ్చుకొనేవాళ్ళు. తెలంగాణలోని జెయమ్‌డబ్ల్యూపి, భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ఆర్గనైజేషన్ దళాలతో ఆ ప్రాంతాలకు వెళ్ళి తనవంతు సహాయాన్ని అందించాడు.

ఈ ఏడు సంవత్సరాల కాలంలో తెలంగాణలో పార్టీ నాయకత్వాన కొనసాగిన పోరాటాలలో తనవంతు పాత్ర ఉంది. గోదావరి నదిని తానే ధైర్యంగా ముందుండి దాటించాడు. ఎప్పుడు కూడా ఎదుటి కామ్రేడ్స్‌ని నొప్పించని వాడు కామ్రేడ్ శంకర్. అందరితో ఎంతో కల్పుగోలుగా ఉండేవాడు. ఎంత బరువునైనా, ఎంత కష్టాన్నైనా తనపైనే వేసుకొని మోసేవాడు. పోలీసులపై నిర్వహించిన మినప, జారపాడు తదితర దాడులలో చురుకుగా పాల్గొన్నాడు. శత్రువుపై చేసే దాడులల్లో, శత్రువు మనపై చేసే దాడిలో ఎక్కడ చూసిన కా. శంకర్ నిలబడి శత్రువుతో పోరాడే తత్వంను చూసిన నాయకత్వం 2019లో యాక్షన్ టీంకు బదిలీ చేయడం జరిగింది.

కామ్రేడ్ శంకర్ బూటకపు ఎదురు కాల్పులల్లో హత్యకు గురై మనకు భౌతికంగా దూరమయ్యాడు. కానీ కా. శంకర్ మనకు అందించిన ఆశయాలు, ఆదర్శాలు, ధైర్య సాహసాలు, ఓపిక, కల్పుగోలుతనం, పట్టుదలతో పని చేయడం, గార్డ్ ఎలా ఉండాలో, రక్షణ ఎలా కల్పించాలో మనకు నేర్పాడు. శత్రువుకు ఎలాంటి రహస్యాలు చెప్పకుండా నూతన సమాజం కోసం, సమసమాజం కోసం తమ అమూల్యమైన ప్రాణాలను చిరునవ్వుతో త్యాగం చేశాడు. కామ్రేడ్ శంకర్ ఆశయాలను కొనసాగిద్దాం!



వెన్న లాంటి మనస్సు వాడు
కొమ్రం భీం గుండెల వాడు
ఆదివాసి విల్లం బె వాడు ॥ వెన్నెలా ॥

2. మహబ్బూబ్బాద్ జిల్లాలోనా
ఆదివాసి మడగూడెంలో
రంగయ్యా, సోమ్మక్కలా...
పెద్దకొడుకు నారాయణగా
పేద ప్రజల విముక్తి కోరే హరిభూషణన్న పుట్టాడమ్మా ॥ వెన్నెలా ॥

3. ఊరులోన ఉన్నప్పుడు
ప్రజల కొరకు పనిజేశాడే
యువకులనూ ఒక్కటిజేసీ
ఆటల పోటీలూ నడిపే
యువజన సంఘాలూ బెట్టీ
సామాజిక సేవలు జేసే
మంచినీటి సమస్య తీర్చ
బోరింగులు వేయించాడు
రేషన్ సౌకర్యం కోసం
జీసీసీ బిల్డింగ్ కట్టించే
పార్టీలోకి చేరక ముందే ప్రజల బిడ్డగా పేరొందాడే ॥ వెన్నెలా ॥

4. కొత్తగూడ, గంగారము
గుండాల ఇల్లెందుల్లో

యుద్ధ విరామ కాలన
కలం గుండెల్లో తూటాలు దిగినా
చీకటి రాత్రి దేశానికి గర్భస్రావం
ఈ ఋతువున మనుషులంతా నిన్ను
వెతుకతుంటారు
నువ్వు అరుదైన ఔషధపు మొక్కవి
యాప నారాయణ విరబూసిన మోదుగు పువ్వులన్నీ
మిగులగాసిన ద్రాక్ష గుత్తులన్నీ
బలిసినోడి సంకన జేరినప్పుడు
నువు గోబి ఎడారిలో గిరిజన వీరుని బాణానివైనావు
రాసుకుందాం నీ త్యాగం రాసుకుందాం
బ్రతుకితే పంట పండిస్తాం
చస్తే ఎరువునైతాము
రెండు మాకు ఇష్టమే
మా భూమికి లాభమే

## కా. హరిభూషణ్ (లక్మ్మదాద) పాట

– ప్రభాకర్

వెన్నెలా.... ఓ.... వెన్నెలా
చిరునవ్వుల లక్మ్మదాదా ఏడే వెన్నెలా...
మా విప్లవ వీరుడు హరిభూషణ్ ఏడే వెన్నెలా

1. తెల్లానీ రంగూ వాడు



# కామ్రేడ్ కోవాసీ జోగాల్ (శ్రీను) జీవిత చరిత్ర

కామ్రేడ్ శ్రీను శత్రువు మోసపు దాడిలో 2020 సెప్టెంబర్ 7వ తేదిన పూసుగుప్ప గ్రామా సమీపంలో, గ్రామ సంఘ నాయకుడైన ప్రభాకర్ (ఐతు)తో కలిసి సివిల్ దుస్తుల్లో పోతుండగా దారిలో మాటుగాసిన శత్రువు (పోలీసులు) ఇద్దర్ని పట్టుకొని, తీవ్ర చిత్రహింసలకు గురి చేసి, నిరాయుధంగా ఉన్న వారిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశాడు.



కామ్రేడ్ కోవాసీ జోగాలు

కా. శ్రీను అసలు పేరు కోవాసీ జోగాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చింతూరు మండలం, జగ్గారం గ్రామంలో పుట్టాడు. కా. శ్రీను 2010లో పార్టీలో భర్తీ అయ్యాడు. చర్ల–శబరి దళంలో పనిచేసాడు. కా. శ్రీను, కా. చందు అనే రెండు పేర్లతో పార్టీలో పని చేశాడు. కా. శ్రీను దళసభ్యుడుగా, గార్డ్‌గా, దళానికి కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. 2013లో కా. శ్రీను అనారోగ్యంతో ఇంటికి వెళ్ళాడు. ఆ సమయంలో పోలీసులు అరెస్టు చేసి, వరంగల్ జైళ్ళో పెట్టారు. జైలు నుండి విడుదలైన తర్వాత 2015లో తిరిగి పార్టీలోకి వచ్చాడు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పని చేస్తూ తిరిగి రాష్ట్ర కమిటీ దళంలోకి బదిలీ అయ్యాడు. ఆ క్రమంలో కా. శ్రీను పని శైలిని చూసి, దళానికి  కమాండర్‌గా నియమించడం జరిగింది. అంతేకాకుండా దళంలోని కామ్రేడ్స్‌కు టీచర్‌గా చదువు నేర్పడంతో పాటు క్రమశిక్షణ, మిలటరీ పద్ధతులను నిరంతరం నేర్పేవాడు. డాక్టర్‌గా కూడా పని చేస్తూ అనారోగ్యంతో ఉన్న కామ్రేడ్స్‌కు చాలా సహాయంగా ఉంటూ తన మద్దతును అందించేవాడు. కా. శ్రీను క్రియేటీవ్‌టీగా ఆలోచిస్తూ

అప్పగించిన పనులను బాధ్యతగా చేసేవాడు. ఈ పనులను చేస్తూనే, కొరియరింగ్ పనులను నిర్వహించాడు. కొరియరింగ్ పని చేసే సమయంలో చాలా జాగ్రత్తగా శత్రువు నుండి తప్పించుకుంటూ టెక్నికల్ జాగ్రత్తలు పాటించేవాడు. జేఎండబ్ల్యూపి, బికే-టీజీ ఆర్గనైజేషన్ దళాలకు మద్దతుగా తనవంతు సహకారాన్ని అందించాడు. అంతేకాకుండా శత్రువుపై చేసే అంబుష్‌లల్లో కూడా పాల్గొన్నాడు. 2013 సం.లో టీసీఓసీలో భాగంగా మినప అంబుష్‌లో, 2018 సం. జారపాడులో పోలీసులపై జరిపిన అంబుష్‌లో కూడా పాల్గొన్నాడు. బార్డర్‌లో శత్రువు నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడంలో తన వంతు పాత్రను పోషించాడు. ఈ విధంగా కామ్రేడ్ శ్రీనుకు ఏ పని అప్పగించినా బాధ్యతగా, నిబద్ధతతో, చాక చక్యంగా నిర్వహించేవాడు.

కా. శ్రీనును హత్య చేసి ప్రజా ఉద్యమాన్ని ఆపాలనుకుంటున్నాడు. కానీ, అది పెను ఉప్పెనలా దూసుకొస్తుందని శత్రువుకు తెలియదు. ఆ ప్రజా ఉప్పెనలో దోపిడీదార్లు అంతంకాక తప్పదు. అంతిమంగా పీడిత ప్రజలదే విజయం, కామ్రేడ్ శ్రీను ఆశయాలను కొనసాగిద్దాం.

**ప్రజాసైన్య యోధులు పార్టీ పంథాపట్ల అంకితభావంతో కమ్యూనిజాన్ని స్వప్నిస్తూ తమ జీవితాలను త్యాగం చేసిన వీర యోధులు!**

**తమ రక్తంతో ఎర్రజెండాను ఎరుపెక్కించిన వారు కమ్యూనిజం ఆశయంకోసం సమస్త పీడిత సామాజిక సమూహాల స్వేచ్ఛ కోసం పోరాడిన వారు !!!**



బతికే ఉంటారు

పూచే పువ్వులో
పునాస పంటల్లో
పసిపిల్లల బోసి నవ్వుల్లో
పూరి గుడిసెల్లో కందిలయి
వాళ్లు బతికే ఉంటారు..

అమరులు వాళ్లు
అరుణకాంతులు వాళ్లు

## కా. హరిభూషణ్ స్మరణలో

**- కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు**

ప్రజల బ్రతుకు చదువనేర్చి
ప్రజల మేలుకై పోరుసల్పి
ప్రాణాలను అర్పించిన
త్యాగధనుడా నీకు అరుణ జోహార్లు!

## కా. లక్ష్మదాద స్మృతిలో కవిత

- సురేష్

మనిషితత్వం మసక బారుతూ
గాయాలు నెత్తురు గక్కుతుంటే
శత్రువు అస్థిత్వం పొట్టలోకి ఆయుధాన్ని
బలంగా దించినప్పుడు

## ఆచరణకు మాట ఇవ్వడమే

-శాఖమూరి రవి

అతని అమరత్వంపై
అక్షరాలు అల్లటం
తోడేసిన పెరుగుపై
పేరుకున్న మీగడను
కవ్వంతో చిలికి
అమృతాన్ని తీసారాన్న
పాఠ్యాంశాన్ని రద్దుచేసిన
ధీరుడతను
అతని అమరత్వంపై
అక్షరాలు అల్లటమంటే
ఆశయానికి పునరంకితమవటమే
అతని అమరత్వంపై
అక్షరాలు అల్లటమంటే
ఆచరణకు మాట ఇవ్వటమే

## వాళ్లు బతికే ఉంటారు

- వి. సంతోష్

పారే నదిప్రవాహంలా
వీచే పవనంలా
అడవి తల్లి ఒడిలో
ఒదిగిపోయిన వాళ్లు



# కామ్రేడ్ ముసకీ రామాలు (సుధీర్)

కా. ముసకీ రామాలు అక్టోబర్ 18, 2020న తిమ్మాపురం గ్రామంలో శత్రువు చేసిన ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు. కా. ముసకీ రామాలు దంతెవాడ జిల్లా, దర్భ డివిజన్, డబ్బం గ్రామంలో ముసకీ వారి ఇంటిలో 23 సం॥రాల క్రితం జన్మించాడు. కా. రామాలు తల్లిదండ్రులు ఒడ్డె మాసాలు, అడమేలకు ఆరుగురు సంతానంలో మూడోవాడు. దర్భ నుండి వీరి కుటుంబం బ్రతకడానికి ములుగు జిల్లా వెంకటాపురం మండలం - జల్ల గ్రామానికి వచ్చారు. ఈ గ్రామంలోనే వీరి కుటుంబం జీవణం కొనసాగించింది. కా. సుధీర్ మొదట బాలల సంఘంలో పని చేసాడు. దళం గ్రామానికి వచ్చినప్పుడు వారికోసం అన్నం, నీళ్ళు తెచ్చి సమిష్టి పనులలో పాల్గొనేవాడు. 2007లో పార్టీలో భర్తీ అయ్యాడు. కా. సుధీర్‌ని నాయకత్వ కామ్రేడ్స్ రక్షణ కోసం గార్డుగా పార్టీ నియమించింది. గార్డుగా ఉండి అన్ని పనులలో పాల్గొంటూ చదువు నేర్చుకున్నాడు. రెండు సంవత్సరాలు గార్డుగా పని చేసి, తర్వాత ఆ దళానికి కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. కా. సుధీర్ క్యాడర్‌తో కలిసిమెలిసి ఉంటూ వారికి రోజు చదువు నేర్పేవాడు. ఎప్పుడు నవ్వుతూ, నవ్విస్తూ దళాన్ని ఉత్సాహంగా ఉంచేవాడు. నాయకత్వ రక్షణ బాధ్యతలు నిర్వహిస్తూనే, మిలటరీ విషయాలను నేర్చుకొని తన తోటి సభ్యులకు మిలటరీ పరమైన డ్రిల్స్ అందరికి నేర్పుతూ అన్ని పనులలో ముందుంటూ అందరికి ఆదర్శంగా ఉండేవాడు. 5 సం.రాలు కా. సుధీర్ నాయకత్వ రక్షణ దళంలో పని చేశాడు. ఆ దళంలోనే పని చేసే సంగీతని పెళ్లి చేసుకున్నాడు.



కామ్రేడ్ మూసికీ రామాల్

పార్టీ 2012లో కా. సుధీర్‌ను ఆదిలాబాద్ ఉద్యమ అవసరాల రీత్యా బదిలీ చేసింది. అక్కడ 3 సం॥రాలు పని చేశాడు. తర్వాత ఇంద్రవెల్లి డిప్యూటీ కమాండర్‌గా బాధ్యతలు

నిర్వహించాడు. అక్కడ ప్రజల భాషను నేర్చుకుని వారికి పార్టీ రాజకీయాలు చెప్పేవాడు. కమిటీల్లో పని చేసే విధంగా చైతన్య పరిచేవాడు. అక్కడ టెర్రయిన్ పై మంచి పట్టును సంపాదించాడు. అదిలాబాద్ జిల్లాలో దెబ్బతిన్న ఉద్యమాన్ని పునర్నిర్మాణం చేయడంలో ఎంతో కృషి చేసాడు కా. సుధీర్ డిప్యూటీ కమాండర్‌గా అందరి మన్ననలు పొందాడు. ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ ప్రజలతో తొందరగా కలిసిపోయేవాడు. నిర్బంధంలో శత్రువుకి దొరకకుండా దళాన్ని తిప్పడంలో, రక్షణలో బాధ్యులకి సహాయాన్ని అందించేవాడు. అక్కడ నిర్బంధాన్ని తట్టుకోలేక భయంతో ఎంతో మంది కామ్రేడ్స్ పార్టీని వదిలి వెళ్లిపోయినా, మరికొంత మంది కామ్రేడ్స్ అమరులైనా కా. సుధీర్ మాత్రం భయపడకుండా మరింత ధైర్యంగా అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ముందుకు సాగాడు.

కా. సుధీర్ తర్వాత ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యి, మణుగూరు కమాండర్‌గా అక్కడ ఉద్యమంలో భాగమయ్యాడు. శత్రువు నిర్బంధంలో కూడా ఏరియాలో తిరుగుతూ ప్రజలను పార్టీ నిర్మాణాల్లోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేసేవాడు. ఫారెస్టు, పోడు భూముల సమస్యలపై ప్రజలను రాజకీయంగా చైతన్య పరిచి, పోరాటాలలోకి కదిలించి, సంఘటితం చేసేవాడు. ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా అక్కడ ప్రజలలోకి చొరవగా పోయి, వారితో పరిచయాలు పెంచుకొని కలిసిపోయే స్వభావం గల కామ్రేడ్. పోలీసులు ప్రజలను, సంఘ నాయకులను అన్యాయంగా అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టారని తెలిస్తే బాగా చలించిపోయేవాడు. కా. సుధీర్ 28 జూలై 2020 ఖమ్మంతోగు, మల్లేపల్లితోగు అడవిలో దళం సమాచారం తెలుసుకొని డేరాపైకి వస్తున్న శత్రువును ముందే గమనించి, వారిపై ఫైరింగ్ చేసి ఒక పోలీసుని గాయపర్చి, దళాన్ని సురక్షితంగా రిట్రీట్ చేసాడు. దళాన్ని మట్టుబెట్టడానికి పోలీసులు అనేక బ్యాచ్‌లతో విస్తృతమైన కూంబింగ్‌లు జరిపినప్పుడు దళాన్ని, నాయకత్వాన్ని కా. సుధీర్ ప్రజల మద్దతుతో చాకచక్యంగా కాపాడేవాడు. అక్టోబర్ 18, 2020న తిమ్మాపురం గ్రామంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో ముసలమ్మగుట్ట అడవిలో దళం ఉన్న డేరా సమీపంలో పొంచి ఉన్న పోలీసులు, పెట్రోలింగ్‌కు పోయివస్తున్న కామ్రేడ్స్‌పై పోలీసులు కాల్పులు జరపడంతో కా. సుధీర్, కా. లక్మాల్‌లు శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరులైనారు. వారి ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం.



మహిళల స్మారక స్థూపం నిర్మించుకున్న గ్రామంగా, నీ ముప్పై ఏళ్ల విప్లవ ప్రస్థానంలో ఇరవై తొమ్మిదేళ్ల కత్తి మోహన్‌రావు సహచర్యం. కొడుకు అభిషేక్ విప్లవంలోనే గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్. ఇంద్రావతి ఏరియాలో జనతన సర్కార్ బడి బాధ్యతలు.

విప్లవమే మీ శ్వాస, ధ్యాస. విప్లవమే జీవితంగా అమరులైన మీ అందరికి ఇవే వినమ్ర జోహార్లు.

## లక్ష్మదాద అమరత్వంపై స్పందన

**– రాజ్‌కుమార్**

కా. హరిభూషణ్ 1990లో విద్యార్థి ఉద్యమ రాజకీయాలతో విప్లవోద్యమంలో భాగమయ్యాడు. ఎంతో ప్రేమతో పెంచిన కన్న తల్లిదండ్రులను వదిలి, పుట్టిన ఊరిని వదిలి నూతన సమసమాజం స్థాపన కోసం ఉద్యమ బాటపట్టావు. కత్తుల వంతెనలపై నడుస్తూ గోదావరి అలలతో సమానంగా పరిగెడుతూ వర్గ రాజకీయాలతో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర సారథిగా ఎదిగావు. పార్టీ కర్యకర్తల అభిమానాన్ని చూరగొన్నావు.

పీడిత ప్రజల విముక్తికోసం దోపిడీ పాలకవర్గాలను కూల్చ ప్రజలను ఏకంచేసి, పోరాటాలను నడిపావు. నీవు నమ్మిన సిద్ధాంతం, ఆశయాల కోసం అహర్నిశలు కృషిచేశావు. ఆదివాసీ ప్రాంతాల్లో, అభివృద్ధి పేరుతో ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తుంటే అక్కడ ప్రజలను పోరాటాలకు సంసిద్ధులను చేస్తూ నాయకత్వం వహించావు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోయడానికి నిరంతరం ఎంతో కృషిచేశావు.

నిన్ను మట్టుబెట్టడానికి, గెరిల్లా యుద్ధాన్ని నిర్మూలించడానికి ఉరికి వచ్చే కోబ్రా, సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ పోలీసు బలగాలను మట్టుబెట్టావు. అనేక సార్లు శత్రువు దాడుల నుండి చాకచక్యంగా తప్పించుకున్నావు. అనేక మిలటరీ చర్యలకు నాయకత్వం వహించావు. మిలటరీ పరంగా ఎంతో మంది క్యాడర్‌కు ట్రైనింగ్ ఇచ్చి, మెలకువలను నేర్పవు. గెరిల్లాలకు యుద్ధ రంగంలో వేగం, ధైర్యసాహసాలతో పాటు క్రమశిక్షణ నేర్పిన ఒక యుద్ధ సేనాని కా. లక్ష్మదాద.

సామ్రాజ్యవాదం లాభాపేక్షతో పర్యావరణం నాశనమై కరోనా వైరస్ సోకి యావత్ మంది ప్రజలను నాశనం చేసింది. ఆ సామ్రాజ్యవాదం దృష్టించిన ఈ వైరస్ కారణంగా కా. లక్ష్మదాద అమరుడయ్యాడు. కా. లక్ష్మదాద ఆశయాలను, ఆదర్శాలను, ధైర్యసాహసాలను ఎత్తిపడుతూ తను వదిలి వెళ్లిన బాటలో సాగిపోవడమే మనం ఆ కామ్రేడ్స్‌కు ఇచ్చే నిజమైన నివాళి.

చెరువుల నీళ్లు తాగించావు శత్రువుకు. గ్రేహౌండ్స్ సీఆర్‌పిఎఫ్ గాలింపులు ఎన్ఐఏ, ఎస్ఐబి నిఘా నేత్రాలు ఎన్ని దాడులు, ఎన్ని ఎదురుదాడులు, ఎన్ని ఆంబుష్‌లు, ఎన్ని ఎన్‌కౌంటర్‌లు. పూజారికాంకేర్‌లు, పువ్వర్తులు. నువ్వు తెలంగాణ కార్యదర్శిగా ఉన్నంతకాలం అన్నీ ఆపరేషన్ హరిభూషణ్‌లే. ప్రతి ఎన్‌కౌంటర్ నీకో పునర్జన్మనిచ్చింది.

పోలవరం విద్యార్థుల పాదయాత్రలో బుడి బుడి అడుగుల వివేక్ ప్రజాస్వామిక తెలంగాణ స్వప్నంలో నీ ఆచరణ చూశాను. నువ్వే కదూ ప్రవేశపెట్టావు ఏటూరునాగారం అడవుల్లోకి ఆదివాసీ ఆకాంక్షల సాగర ఘోష, విప్లవ స్మృతిని, శృతి చితిలో రగిలిన ప్రజాస్వామిక ఆక్రోశం. ఒక ఆకాంక్షలోని ఎంత ఉవ్వెత్తున్న ఎగిసింది నిషిద్ధ రాజకీయాల నిజ స్వభావం. ప్రత్యామ్నాయ ప్రజా రాజకీయాలను రుజువుచేసి పోయావు.

ఇది అన్నింటిలోకి దుర్మార్గమైన ఎన్‌కౌంటర్. ప్రపంచ పాలకవర్గాల కుట్రలో భాగమైన ఎన్‌కౌంటర్. విప్లవ దండకారణ్యంపై గ్లోబల్ వైరస్ దాడి. మధుకర్, గంగన్న, కత్తి మోహన్‌రావు, సారక్కల దాక. ఇదీ ఆపరేషన్ హరిభూషణే. భూస్వాముల దాడులు తప్పుకొని అగ్రవర్ణాల అత్యాచారాలు, హత్యాకాండలు తప్పుకొని, ఎన్నో ఎన్‌కౌంటర్‌లలో తృటిలో తప్పించుకొని టైగర్‌లు, కోబ్రాలు, సాల్వాజుడుంలు, కమెండోలు అన్నింటిని అధిగమించి, అన్ని అభియాన్‌లు, సమాధాన్‌లు, ప్రహార్‌లు, నిర్బంధాలు, నిషేధాలు తలల మీద వెలలు భూమి నా తల వెల కట్టమని ధిక్కరించి మీ ఆఖరి పోరాటంలో సామ్రాజ్యవాద వైరస్ ఎన్‌కౌంటర్‌లో ఆశ్చర్యం కదూ. అడవిలో ఆక్సిజన్ కరువై విధ్వంస కరోనాకు బలయ్యారు. శత్రువు చికిత్స ప్రలోభ గాలాలకు చిక్కని ప్రజల్లోని చేపలు మీరు. శత్రువెంత అప్రతిభుడయ్యాడు. అవార్డులు దక్కలేదు, ప్రమోషన్‌ల అత్యాశ తీరలేదు. ప్రతీకారేచ్ఛ వాళ్లనే పల్లార్చింది. రెండు రోజులు కంఠశోషతో నీ మరణవార్త చెప్పిన పోలీసుల నోటితో నీ అమరత్వాన్ని వినదల్చుకోలేదు ప్రజలు, విప్లవాభిమానులు, రక్తబంధువులు నువ్వు నేల మీద కళ్లు తెరిచి వర్గ బంధువుల మధ్యన వర్గ పోరాట యుద్ధ క్షేత్రంలో యోధుల్లాగా అంత్యక్రియలు జరుపుకున్నారు.

మీకు జల్ జంగల్ జమీన్‌లను విముక్తం చేసేదాకా అడవిలో నీ రక్తంతో విత్తిన విత్తనాలను విప్లవ ఫలాలుగా హామీ పడిపోయారు.

సిద్ధబోయిన సారక్క-సమక్క సారక్కల వారసురాలు మేడారం పక్కనే నీ పుట్టిన ఊరు కాల్వపల్లి చూశాను. ఏటూరునాగారం, తాడ్వాయిల నుంచి గోదావరి తీరాన ములుగు దాకా విప్లవాన్ని విస్తరించిన అమరుడు బడే నాగేశ్వరరావు నేరుగానే కాదు పన్నెండు మంది విప్లవ



# కామ్రేడ్ సోడి జోగాల్

కా. సోడి జోగాల్ 2020 సెప్టెంబర్‌లో చెన్నాపురం ప్రాంతంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు. కా. సోడి జోగాల్ సుక్మా జిల్లా, దక్షిణ బస్తర్ డివిజన్, కిష్టారం ఏరియా డోకుపాడు గ్రామంలో ఆదివాసి పేద రైతు కుటుంబంలో 28 సం॥రాల క్రితం జన్మించాడు. కా. జోగాల్ తల్లిదండ్రులు నందే, సోమడాల్‌ల కుటుంబంలో ఐదుగురి సంతానంలో రెండోవాడు. కా. జోగాల్ 10వ తరగతి చదువుతున్న సమయంలో ప్రభుత్వం సల్వాజుడుం పేరుతో గ్రామాలపై దాడులు చేస్తూ ప్రజల ఆస్తులను, ఇండ్లను ధ్వంసం చేసి, వారు గ్రామాలలో జీవించలేని పరిస్థితులు కల్పించింది. మరోవైపు ప్రభుత్వ సాయుధ బలగాలు నిరంతరం ఆదివాసీ ప్రజలపై కొనసాగిస్తున్న దాడులు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను చూసిన కా. జోగాల్ చదువుని మధ్యలోనే ఆపివేసి ప్రజా రక్షణ కోసం డోకుపాడు జన్‌మిలీషియాలో చేరాడు.



కామ్రేడ్ సోడీ జోగాలు

సల్వాజుడుం సమయంలో ప్రజలకు రక్షణగా ఉంటూ రోజు సెంట్రీలు, పెట్రోలింగ్ చేస్తూ శత్రువు సమాచారం ప్రజలకి, పార్టీకి చేరవేయడమే గాక, పోలీసులపై మిలీషియా చేసిన అనేక దాడుల్లో పాల్గొన్నాడు. ఎంతో పట్టుదలతో బాధ్యతగా ప్రతీ పని చేసేవాడు. కా. జోగాల్‌కు ఇద్దరు కుమారులు. తర్వాత కొంత కాలానికి చర్ల మండలంలోని కిష్టారంపాడు గ్రామానికి వలసపోయి, తన కుటుంబం స్థిరపడింది. 2016లో కా. జోగాల్ పార్టీలో పూర్తికాలం పని చేయడానికి నిర్ణయించుకొన్నాడు. అప్పటి నుండి మిలీషియాలో ఉండి పని చేసాడు. మిలీషియా సభ్యునిగా ఎంతో చొరవతో పని చేసి, ప్రజలకు మద్దతుగా ఉండేవాడు. కా. జోగాల్ క్రమశిక్షణతో పని చేస్తూ మిలీషియా కమాండర్‌గా ఎదిగాడు. శత్రు నిర్బంధం వల్ల చర్ల మండలంలో ఉన్న మిలీషియా కమిటీలు దెబ్బతిని ఉన్న సమయంలో కా. జోగాల్ వాటిని తిరిగి నిర్మాణం చేసి, చొరవతో పని చేసే విధంగా రాజకీయంగా కమిటీలను నిలబెట్టాడు. దళానికి ప్రజలకు మద్దతుగా ఉంటూ రాజకీయ ప్రోగాంలను ఏరియాలో ప్రచారం చేయడంలో ముందు ఉండేవాడు.

పోలీసులు నిత్యం గ్రామాలపై చేసే దాడులను, పార్టీకి వ్యతిరేకంగా శత్రు చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజలను, మిలీషియాను సంఘటితం చేస్తూ ప్రజల్లో ఎంతో ధైర్యాన్ని నింపేవాడు.

కా. జోగాల్ ప్రజల్లో రాజకీయాలను ప్రచారం చేస్తూ యువతి, యువకులను మిలీషియాలోకి భర్తీ చేసేవాడు. తనతోటి సభ్యులను రాజకీయంగా, మిలటరీ పరంగా ఎదిగించడంలో తన వంతు కృషి చేసాడు. ప్రజలందరితో కలిసిమెలిసి ఉండేవాడు.

శత్రువు పార్టీకి వ్యతిరేకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ శత్రువుని దెబ్బతీయడానికి తిప్పాపురంలో మిలీషియా మైన్‌పేల్చి నలుగురు పోలీసులను గాయపర్చిన ఘటనలో కా. జోగాల్ ముందు ఉన్నాడు. కలివేరు పోలీస్ స్టేషన్‌పై మైన్‌పేల్చి, శత్రువుని గందరగోళపర్చి వాడి రవాణా, కమ్యూనికేషన్‌ని ధ్వంసం చేయడంలో కా. జోగాల్ మిలీషియాకు నాయకత్వం వహించాడు. ప్రజలను శత్రువువైపు పోకుండా పార్టీ రాజకీయాలతో చైతన్య పర్చేవాడు శత్రువు మిలీషియా కార్యక్రమాలను అడ్డుకోవడానికి, కా. జోగాల్‌ని ప్రజలకు దూరం చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తే, వాటిని క్రమశిక్షణతో నిజాయితీగా ప్రజల్లో పని చేసి అందరి మన్ననలు పొందాడు. ఇన్‌ఫార్మర్స్‌ను శిక్షించి ప్రజలకు మద్దతుగా ఉండేవాడు. 2019లో ఎల్‌జీఎస్‌లోకి బదిలీ అయ్యాడు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ దళంలో అందరితో ఆప్యాయంగా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నాడు. కా. జోగాల్ తనవైపు జరిగిన తప్పులను నిజాయితీగా ఒప్పుకొని సరిదిద్దుకొనేవాడు. ఎన్ని కష్టాలు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొనేవాడు.

కా. జోగాల్‌ని 2020 సం॥రంలో ఏసీలోకి తీసుకొని మణుగూరు ఎల్‌జీఎస్ డిప్యూటీ కమాండర్‌గా పై కమిటీ బదిలీ చేసింది. సంతోషంగా ఆ ప్రాంతానికి పోయి అక్కడ ప్రజలతో పరిచయాలు పెంపొందించుకుంటూ అందరితో కలసిమెలసి ఉండేవాడు. సెప్టెంబర్ 2020 దళం అవసరాల రీత్యా గుండ్లమడుగు అనే గ్రామానికి పోయినప్పుడు ప్రజాద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు కా. జోగాల్‌ను తనతో పాటు మరో ఇద్దరు మహిళా కామ్రేడ్స్‌ను పట్టుకొని చిత్రహింసలు పెట్టి చర్ల మండలంలోని చెన్నాపురం అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్ చేసారు. శత్రువు ఎన్ని చిత్రహింసలు పెట్టినా దృఢంగా ఉండి రహస్యాలను కాపాడి అమరుడయ్యాడు. కా. జోగాల్ అమరత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమానికి నష్టం. కా. జోగాల్ చాలా సాధారణంగా ఉంటూ పార్టీ రాజకీయాలతో ఎంతో ఆదర్శవంతంగా జీవించాడు. కా. జోగాల్ ఆశయాలను కొనసాగిద్దాం.



మీవ లస్తున్ తచ్చి పోహతోర్ కామ్రేడ్ సుధీర్ లక్మాయో

మీకిన్ పుట్టి కిత్త యాయో తలత కైయు వటియో

అరదే కేపి మిందేయో కామ్రేడ్ సుధీర్ లక్మాయో

మీవ ఆశయ్ పుర కియలే జనత కిరియ కిత్తోర్ షహిదిర్

సప్న నిజం కీంతోం కామ్రేడ్ సుధీర్

# కా. యాప నారాయణ అమరత్వంపై స్పందన

## మరణానంతర ప్రేమలేఖ ఓ అభిమాని

యాప నారాయణ హరిభూషణ్‌గా ఎదిగిన క్రమం మనసు తెరమీద రూపు కడుతున్నది. మానుకోట దొరల గడీల చుట్టూ మర్రి ఊడల కింద మొలిచిన గడ్డి మొక్కలు ఆంబోతులను బంధించిన ముకుతాళ్లలో బిగిసిన పిడికిళ్లు గుర్తుకొస్తున్నాయి. ఆదివాసీ జీవితం ఒక విప్లవ పాఠశాల అయిన క్రమం వరంగల్ ఆర్ట్స్ సైన్స్ కాలేజీ విద్యార్థిగా జ్ఞానం అంటే రాడికల్ మార్పు అని నేర్చుకున్న చదువులు. అప్పటి అధ్యాపకులు అందరు ఆ విద్యార్థుల దగ్గరే నేర్చుకున్నా మన్నారు. సమాజాన్ని చదువుకోవడం.

ఖమ్మం జిల్లాలో చేపట్టిన విప్లవోద్యమ విస్తరణ, తెలంగాణా మీదుగా దండకారణ్యం దాకా రెండడుగులు నాలుగు అడుగులుగా నడిచింది. రెండు గుండెలు ఒక దండోరాగా ఒక తుడుం దెబ్బగా మోగింది.

నాకెపుడో నలబై ఏళ్ల కింద మామిడాల హరిభూషణ్ మాత్రమే సన్నిహితంగా, ప్రత్యక్షంగా తెలుసు. ఆ పేరు పెట్టుకున్న భూషణ్‌ల లొంగుబాటుల సంగతి ఎందుకు గాని తెలంగాణ ప్రజల హృదయాకాశంలో నా పాలిటి భరతపక్షివి నీవు. వినడము, చదవడమే కాని నిన్ను ఎప్పుడూ చూసింది లేదు. నీ అమరత్వంలో తప్ప. జీవితమంతా నీ విప్లవాచరణ వ్యక్తీకరణలో తప్ప. నిషిద్ధ రాజకీయలకు ఒక ప్రతీకవయ్యావు.

ఎంత కంగు తినిపించావు శత్రువుని. ప్రజా యుద్ధాన్ని ఎన్ని ఫ్రంట్‌లలో తెరిచావు. ఎన్ని

లడాయి బుద్ధి కార్యతిర్ కా॥ సుధీర్ లక్మాయో

జనతన్ బతకడ్ సంజేము అసి లోసుదువర్ విడిసియో

లడాయి లోపో పెసి వతిర్ కామ్రేడ్ సుధీర్ లక్మాయో

జనతయ్ యాయో బాబో ఇంజి జనతన్ సేవ కిసోరే

కామ్రేడ్ సుధీర్ కామ్రేడ్ లక్మాయో లాలు పుంగార్ ప్యూతిర్

దెబ్బతిత్త తెలంగాణ లడాయి మున్నే యోయన్ లక్ష్యతే

పార్టీ ఇత్త కార్తవయి తూన్ నారు-నారు ఏవి కితిర్

ఇలక గోదర్ వెండి మీరు దుష్మన్ నడుమ తిరయోడే

జనతన్ బుద్ధి వేహతిర కా॥ సుధీర్ లక్మాయో

బెసోన్ దమన్ మతకే వెండే జనతన్ విడసవల్ ఇత్తిర్

కామ్రేడ్ సుధీర్ కామ్రేడ్ లక్మా దీర కిసి నిత్తిర్

మల్లెపల్లి ఫైరింగ్ లోప మున్నె వయాన్ దూష్మన్ కిన్

పెరెకే మీరన దెబ్బ ఇత్తిర్ కా॥ సుధీర్ లక్మాయో

బెసోన్ తిపల్ మతకే వెండే దోడా జావ దొరకోకు

మీవ సంగత కామ్రేడ్స్ కిన్ దీరా మీరు వెహతిర్

జల్ జంగల్ జమీన్ పోరో జనతన్ అధికార్ మందన

ఇంజి సైనిక అసి నిత్తిర కామ్రేడ్ సుధీర్ లక్మాయో

దోమోడామాయి జంగల్ లోప దూష్మన్ సంగే లడెయు

అసోరే అక్రి జీవ ఇత్తిర్ కామ్రేడ్ సుధీర్ లక్మాయో

మీవ అమూర్ కేంజత జనత కొండత కన్నీర్ ఉంసోడే



# కామ్రేడ్ సుక్కాలు

కా. సుక్కాల్‌ను 2020 సెప్టెంబర్ 18న రాత్రి 9గం. సమయంలో సిలేటిగూడ వద్ద పట్టుకొని గ్రేహౌండ్స్ పోలీసులు హత్యచేసారు. కా. సుక్కాలు 2003లో సెప్టెంబర్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఊసూర్ బ్లాక్, పామెడ్ ఏరియా, గొమ్ముం గ్రామంలో నిరుపేద ఆదివాసి కుటుంబంలో జన్మించాడు. తల్లి ఓయం భీమే, తండ్రి ఓయం దుడువలకు నలుగురు సంతానంలో మూడవ కుమారిడిగా పుట్టాడు. ఇతనికి తల్లిదండ్రులు ముద్దుగా పెట్టుకున్న పేరు సుక్కా, దండకారణ్యంలో విప్లవోద్యమం విస్తరించినప్పటి నుండి ఎందరో వీరులు-వీర వనితలను అందించిన ఉద్యమ నేపథ్యం వీళ్ల గ్రామానికి వుంది. కా. సుక్కాలు ఈ పోరుతల్లి ఒడిలో త్యాగాల గాథలు, పాటలు వింటూ పెరిగాడు. వీళ్ల ఊరికి 15 కి.మి దూరంలో ఉన్న పామెడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి వరకు చదువుకున్నాడు. చదువు నేర్చుకోవడంలో ఆశ్రమ పాఠశాలలో చెలాకిగా వుండేవాడు. చొరవతో చక్కగా పనులు నేర్చుకొనేవాడు. అక్కడ విద్యార్థి సంఘం (బాలల) లో వుండి బడిలోని విద్యార్థుల సమస్యలపై ఫుడ్ ఫంక్షనింగ్‌లో సరిగా అమలు కానప్పుడు వాటి అమలుకై ఆందోళనలు కొనసాగించేవాడు. (అన్నంలో పురుగులు వున్నా, రాళ్లు వున్నా సరిగ్గా వండకపోయినా, కేటాయింపు ప్రకారం డైట్ ఇవ్వకపోయిన నిరసనలతోటి విద్యార్థులలో తాను ఒకడిగా పాల్గొనేవాడు.) చిన్నప్పటి నుండి విప్లవోద్యమాన్ని అంటిపెట్టుకొని వున్నాడు. చేతనా నాట్యమంచ్‌లో, బాలల సంఘంలో చేరి తనకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాడు. సంఘం తరపున రాజకీయ, నిర్మాణ కృషి కొనసాగించాడు.



కామ్రేడ్ సుక్కాలు

సెలవులలో గ్రామాలకు వచ్చినప్పుడు పార్టీ కమిటీల నిర్ణయానికి కట్టుబడి జనతనా సర్కార్ సమిష్టి పనులలో పాల్గొనేవాడు. కుటుంబ జీవన పోషణకై కూలి పనులు, తునికాకు, ఉపాధి

పనులకు వెళ్లి వచ్చేవాడు. పీఎల్‌జీఏ చేసిన రాజకీయ, నిర్మాణ ప్రజాయుద్ధ చర్యలను ఆకలింపు చేసుకొన్నాడు. కసాల్‌పాడ్, బుర్కపాల్, తొండమర్క గెరిల్లా సమరాలకు ఎంతో ఉత్సాహ భరితుడయ్యాడు. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో భూస్వామ్య, దళారీ నిరంకుశ, పెట్టుబడిదారి సామ్రాజ్యవాదుల వ్యవస్థను కూల్చడం ద్వారానే భారతదేశం విముక్తి అవుతుందని, సాయుధ విప్లవోద్యమమే మార్గం అని విశ్వసించాడు. 2018లో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యాడు. తనకు అప్పజెప్పిన వివిధ ప్రతిఘటన చర్యలలో (ఆంబుష్, బూబీట్రాప్, కొరియర్, రెక్కి) పాల్గొన్నాడు. 2018 జనవరిలో పార్టీ విస్తీర్ణ పిలుపులో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాలని స్థానిక కమిటీల నిర్ణయాలకు కట్టుబడి విస్తీర్ణ జోన్లకు వెళ్లాడు. ఈ క్రమంలో నడకలో అనారోగ్యం కారణంగా తెలంగాణ ప్రాంతానికి పోతానని తన అభిప్రాయాన్ని పార్టీ కమిటీ ముందు పెట్టాడు. కా. సుక్కాల్ భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై తెలంగాణ ఉద్యమ విస్తరణకై ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కార్య దీక్ష చేపట్టి తీవ్ర నిర్బంధంలో సహితం తన విప్లవ కార్యాచరణను కొనసాగించాడు. 2020 సెప్టెంబర్ 18వ తేదిన పనుల రీత్యా వెళ్లి వస్తున్న క్రమంలో సాయంత్రం 8-9గం॥ సమయంలో గ్రేహౌండ్స్ పోలీసులు చేత చిక్కి తీవ్రమైన చిత్రహింసలకు గురయ్యారు. తీవ్రమైన హింసలు పెట్టిన దళం ఆచూకి (తెలిసిన) చెప్పకుండా పార్టీ రహస్యాన్ని కాపాడి, దృఢంగా ఉండి తన నమ్మిన ఆశయం కోసం ప్రాణాలు విడిచాడు. చివరి వరకు పార్టీని అంటిపెట్టుకొని వుండి, అప్పజెప్పిన పనులు నిర్వర్తించేవాడు. తను అమరత్వంలో, అంకిత భావంతో పనిచేయడంలో, త్యాగనిరతిలో కామ్రేడ్స్‌కు ఆదర్శంగా నిలిచాడు. అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని, అభిమానాన్ని చురగొన్నాడు. పార్టీ తనకు కేటాయించిన ప్రాంతంలో ఉండి బాధ్యతలు నెరవేర్చాడు. స్వార్థపరులు, దిగజారిపోయి పార్టీని వదిలి వెళ్లిపోయినా కా. సుక్కాల్ దృఢ సంకల్పంతో కఠిన పరిస్థితిల్లో కూడా విప్లవ కృషిని కొనసాగించాడు. 2019 నవంబర్‌లో పార్టీ సభ్యుడుగా తీసుకోవడం జరిగింది. పార్టీ రహస్య పని పద్ధతులను అలవర్చుకున్నాడు. దళం కార్యాచరణలో బాధ్యతలు నెరవేర్చాడు. దిన చర్యను స్టాండింగ్ ఆర్డర్స్‌ను, టెక్ జాగ్రత్తలను, పార్టీ కమాండ్ ఆదేశాలను కఠినమైన పరిస్థితిలో కూడా తూచా తప్పకుండా పాటించాడు. తనలో సూటితత్వం, విమర్శనాత్మక పని పరిశీలన ఉండేది.

ఎన్నో రాత్రులు, పగలు నిద్ర, ఆకలి, దప్పికలకు ఓర్చి ఎన్నో కిలో మీటర్లు ప్రయాణించి వాగులు, వంకలు నిండుగా ఉండి పారిన అవలీలగా ఈదేవాడు. శత్రువు కావల్చుకొని ప్రాజెక్టు నీళ్ళు విడిచి, దళం దాటకుండా ప్రవాహ వేగాన్ని పెంచాడు. అలాంటి సమయంలో కా.



దొంగచాటు ఆంబుష్‌లు చేస్తే మొబైల్ యుద్ధం ద్వారా ఎదిరిస్తాం
ఎన్‌కౌంటర్లు చేస్తే విప్లవ విత్తనాలై మొలకెత్తుతాం
పేద ప్రజలను దోపిడీ చేయాలని చూస్తే
ప్రజాక్షేమం కోసం మైనులై పేలుతాం
ఆదివాసులను అడవి నుండి వెళ్ళగొట్టాలని చూస్తే
ఆదివాసుల వేట విల్లంబుల బాణాలై గుచ్చుతాం
ఆపరేషన్ "సమాధాన్-ప్రహర్" దాడి ప్రకటిస్తే
"సమాధాన్-ప్రహర్" దాడికి మినప, జీరగూడం సమాధానంగా చూపిస్తాం
ఒక వీరుడు మరణిస్తే పదివేల వీరులు పుడుతారు
పోరాటంలో అంతిమ విజయం ప్రజలదే
అంటూ మమ్ములను నడిపించే విప్లవోద్యమమా
నీకు మా లాల్‌సలాం లాల్‌సలాం...

## కామ్రేడ్ సుధీర్, కామ్రేడ్ లక్మాల్ మీద పాట

**- తులసి**

లాలు లాలు సలాం మీకిన్ మావ జోహారు కామ్రేడ్
సుధీర్ కామ్రేడ్ లక్మా క్రాంతి జనతన్ జోహారు
జలాభూ జలాభూ పొంగన్ ఏరు చింన్నడ అసి
అలసంముంత అరబార తోందన్ జంగాల్ లాలు బాడ అతయో
సుడల సుడల ఉమర్‌తే జురుమ్ ఏసోర కరియోదే

తల్లిదండ్రుల కన్న ప్రజలే ప్రాణం అంటూ

దోపిడి పీడనలను ఎదిరించ

ధిక్కార స్వరాన్ని నేర్పినది

ప్రజల కష్టాలు పోవాలంటే

పోరుమార్గం నడవాలంటూ

పోరాటం అంటే విందు భోజనం కాదు

అనేక కష్టాల కడలి అంటూ

వర్గ కసిని బోధిస్తూ

నూతన సమాజ నిర్మాణానికై

నూరేళ్ళ నింపుకున్న వీరులారా!

మీ త్యాగం గొప్పది అది హిమశిఖరాల కన్నా

ఉన్నతమైనది

నూరు పువ్వులు వికసించని నూరు ఆలోచినలు

ఘర్షించని అని మావో మాటను నిజము చేయ

తెలంగాణ పోరు ప్రజలల్లో

మరోసారి వర్గ చర్చకు బీజం వేసిన వీరులారా!

మీ లక్ష్య సాధనకు అంకితమైన కడదాకా

పోరాడుతాం అని ప్రతిజ్ఞ పూనుతున్నాము

శత్రువు చుట్టు ముట్టాలని చూస్తే ఎర్ర సముద్రమై ముంచుతాము



సుక్కాల్ పొంగుతున్న వాగులోకి రాత్రిపూట దిగి ఈత కొడుతూ ఏటికి ఎదురీదుతూ ప్రవాహ వేగాన్ని చూసి వచ్చి, ఈ ప్రవాహ వేగాన్ని దాటగలమా లేదా అనే సరైన అంచనాని దళానికి ఇవ్వగలిగేవాడు. అలా ఎన్నోసార్లు ఏటికి ఎదురీదిన ఒక సాహస గెరిల్లా తను. అందరిలో ఒకరిగా కలిసిపోయి నవ్వడం, నవ్వించడం చేసేవాడు. ఏ ప్రాంతానికి పోయిన అక్కడి యాస, భాషలు నేర్చుకొని కొత్తవారు అయిన పరిచయస్తుడిలా మాట్లాడుతూ వారితో కలిసిపోయేవాడు. శత్రువు ముఖా-ముఖి ఎదురుపడిన తృటిలో దాడులు తప్పుకుంటూ, వెళ్తున్న క్రమంలో ఆకలితో వున్న దళానికి ఆహారం (మైదాన ప్రాంతంలో సేదతీర్చుకుంటున్న దళం) తెస్తున్న సమయంలో 2020, సెప్టెంబర్ 18 రాత్రి 9 గంll ల ప్రాంతంలో గ్రేహౌండ్స్ పోలీసులు వారిని పట్టుకొని చిత్రహింసలు పెట్టి, షెల్టర్ పక్కన వున్న పత్తిసేన్లో సిలేటిగూడ వద్ద కాల్చి చంపారు. అసువులు బాసిన కామ్రేడ్స్‌ను కడంబా అడవిలో ఎదురుకాల్పులు జరిగాయని, 19వ తేదిన బూటకపు ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎప్పటిలాగే కట్టుకథలు చెపుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం దాని కావలి కుక్కలైన గ్రేహౌండ్స్ పోలీసులు మీడియాలో ప్రచారం చేశారు. నిస్వార్థంగా పని చేసిన గుండాదూర్ వారసుడు మన మధ్య లేకపోవడం మన ఏరియా, జిల్లా ఉద్యమానికి, విప్లవ ప్రజానీకానికి తీరని నష్టం. కా. సుక్కాల్ కఠోర శ్రమను ఆదర్శంగా తీసుకొని ప్రజాయుద్ధంలో అసువులు బాసిన వారి ఆశయాలను ఎత్తిపడుతూ. ఉద్యమాన్ని బలోపేతం చేయడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి. కా. సుక్కాల్ అమర్ రహై.

**"వేల వేల మృతవీరులు వీరోచితంగా**

**ప్రజలకు తమ జీవితాలను అర్పించారు**

**వాళ్ల జెండాను మనం ఉన్నతంగా**

**నిలిపి వాళ్ల రక్తంతో మెరుస్తున్న**

**దారిలో ముందుకే సాగుదాం !"**

# కామ్రేడ్ జుగనక బాదిరావుకు విప్లవ జోహార్లు

కా. బాదిరావు జుగనక 2020 సెప్టెంబర్ 18న రాత్రి 9గం. సమయంలో సిలేటిగూడ వద్ద పట్టుకొని గ్రేహౌండ్స్ పోలీసులు హత్యచేసారు. అదిలాబాద్ జిల్లా, నేరడిగొండ మండలం, గ్రామం అద్దాల తిమ్మాపూర్. తల్లి చిన్ను బాయి, తండ్రి భూమయ్యల ముగ్గురు సంతానంలో


కామ్రేడ్ జుగనక బాదిరావు

పెద్ద కుమారిడిగా 19 సం. క్రితం కా. బాదిరావు జన్మించాడు. తన స్వగ్రామంలోనే 3వ తరగతి వరకు చదువుకున్నాడు. బాలల సంఘంలో పని చేశాడు.

బాల్యంలోనే తండ్రి భూమయ్య చనిపోవడంతో కొన్నాళ్లకు తల్లి చిన్ను బాయి రెండవ వివాహం చేసుకుని వెళ్లిపోవడంతో ఆ నాటి నుండి కుటుంబ భారాన్ని మోస్తూ పశు పోషణ, వ్యవసాయం చేశాడు. ఈ క్రమంలో అతివృష్టి – అనావృష్టిలతో పంటలు పండక వ్యవసాయం కుదేలు అయింది. ఆర్థిక పరిస్థితి దిగజారింది. మరో పక్క కరోనా మహమ్మారి కారణంగా పనులు, ఉపాధి లేకపోవడంతో వలస కూలీగా బతకు దెరువు కోసం నిర్మల్ పట్టణానికి వెళ్లాడు. అక్కడ లారి క్లీనర్‌గా, మెకానిక్‌గా కొన్ని సందర్భాలలో చికెన్ సెంటర్లలో, బోరింగ్ బండ్ల మీద, రోడ్డు పనులకు వలస కార్మికుడుగా వెల్లినాడు. చాలి చాలని ఉపాధితో పొట్ట నింపుకునే వాడు, పని స్థలాలో తను ఎదుర్కొన్న అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని చూసి ఈసడించుకొని తిరిగి పల్లె బాట పట్టాడు.

పల్లె నుడి పట్టణం వరకు కుళ్లి కంపుకొడుతున్న ఈ సమాజం సంస్కృతిని చూశాడు. బీజేపీ, టీఆర్ఎస్ దోపిడీ పాలక వర్గ నాయకుల అవినీతి మాటలు, అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసుల భూమిని ఫారెస్టు జులుంతో హరితహారం పేరుతో గుంజుకోవడం, గ్రామలు తరలించడం, పోలీసు జులంతో నిర్బంధాలు పెంచి, అమాయకపు ప్రజలను జైళ్లో వేయడం



మళ్లీ భూస్వామ్య దొరల పాలెందని
చలించి పోరు మార్గాన్ని ఎంచుకున్నావు
తెలంగాణలో ఉద్యమాన్ని నిలబెట్ట పైలెట్ అయ్యావు
ప్రభుత్వ సాయుధ కిరాయి మూకలు
ఉద్యమాన్ని అణిచివేయ వందల బలగాలతో
దళాన్ని చుట్టుముట్టిన నీళ్ళలోని చేపల వలె
ప్రజలతో కలిసిపోయి దళాన్ని తిప్పావు
ఆకలి దప్పికతో ఉన్న సహచరులకు
శత్రువు బలగాల మధ్యనే సహసంతో ఊర్లకు పోయి ఆకలి తీర్చావు
నిరంతరం విప్లవ విద్యార్థివై రాజకీయాలు చదివావు
శత్రువు విషప్రయోగంలో చిక్కుకొని
తేరుకునే క్రమంలో కాలం కాటువై కనుమూసిన వీరుడు మా విజేందర్
భౌతికంగా నీవులేకున్నా నీ ఆశయాలు మా ముందుంచావు
నీవు కలలు కన్న రాజ్యంకై మా ఆఖరి ఊపిరి ఉన్నంత
వరకు పోరాడుతాం అని శపథం జేస్తుంన్నాము

## అమరుల స్మృతిలో...

**– రామన్న**

విప్లవోద్యమం ఎంతో గొప్పది అంటూ
రక్తబంధం కన్నా వర్గబంధం మిన్న అని

చివరి వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ పూనుదాం

రెడ్ సెల్యూట్ కా. జోగాల్ రెడ్ సెల్యూట్ కా. లలిత

కా. రాజె రెడ్ సెల్యూట్ !

## విప్లవ విద్యార్థి కా. విజేందర్ అమరహై

\- రామన్న

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓనమాలు నేర్చావు

విద్యార్థుల సమస్యలపై గలమెత్తావు

కార్పొరేట్ విద్యా వ్యవస్థపై విద్యార్థులను కూడగట్టి

నూతన విద్యా విధానంకై పోరాడావు

రైతన్నల మరణాలను చూసి కన్నీళ్లు పెట్టావు

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగస్వామివైనావు

ప్రత్యేక తెలంగాణతో ప్రజలకు ప్రయోజనం లేదని

యువకులను కదిలించి, ఆ యువజన సంఘానికి నాయకుడవై

ప్రజాస్వామిక తెలంగాణకై ఉద్యమాన్ని నడిపావు

ప్రజల కష్టాలకు కారణాలు వెతికావు

భూస్వామ్య, దళారీ నిరంకుశబూర్జువా, సామ్రాజ్యవాద దోపిడిదారులపై కన్నెర్రజేసావు

దోపిడి వ్యవస్థ పోవాలంటే పోరాడాలని అన్నావు

విద్యార్థుల బలిదానాలతో సాధించి తెచ్చుకున్న తెలంగాణ



ఇలాంటివన్నీ చూసిన కా. బాదిరావు ఆలోచించడం మొదలుపెట్టాడు.

ఈ రాజ్యం ధ్వంసం కానిదే నూతన సమాజం ఉద్భవించదని జీవిత అనుభవాల నుండి నేర్చుకున్నాడు. ఈ కష్టాలు పోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని తను పోరుబాటని ఎంచుకున్నాడు. గ్రామంలోని యువతి-యువకులను ఏకం చేశాడు. నిత్యం గ్రామంలో ఫారెస్టు అధికారులు (చేరేదార్, చౌకిదార్) బృందం క్యాంపు వేసి ప్రజలను వేధింపులు, ఫారెస్టు నిబంధనాలు ఉల్లంఘిస్తే పిడీయాక్టు కేసులు పెట్టి జైళ్లో వేయడం చేస్తున్నారు. ఇవి తన కండ్లకు కంటగింపుగా అనిపించాయి. కా. బాదిరావు ఒక రోజు రాత్రి గ్రామంలో యువతి-యువకులను చేరదీసి ఫారెస్టు క్యాంపుపై రాళ్ళ వర్షం కురిపించారు. దీనికి బాదిరావు నాయకత్వం వహించాడు. పుట్టిన ఊరిలోనే ఫారెస్టు జులుంకు వ్యతిరేకంగా పోరాడి కేసులు ఎదుర్కొంటున్నప్పటికీ ఫారెస్టు జులుం నశించాలి, క్యాంపు ఎత్తివేలయాని నినాదించాడు. కా. బాదిరావు 5-9-2020న పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో భర్తీ అయ్యాడు. దళంలో శేఖర్ అని పేరు పెట్టుకున్నాడు. వచ్చిన కొత్తలోనే మావోయిస్టులు అంతర్గత భద్రకు పెనుముప్పు అంటూ కేంద్ర ఇంటలీజెన్సీ సలహాదారు విజయ్ కుమార్ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో నిర్మూలనే లక్ష్యంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలోనే విప్లవాన్ని అణచలేవని నిరూపించడమే ధ్యేయంగా నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంకై ప్రయాణించాడు. కొంత కాలమే అయిన తను నమ్మిన ఆశయంకై ప్రాణాలు అర్పించే వరకు పార్టీలో తన కృషిని కొనసాగించాడు.

కా. బాదిరావు వచ్చిన కొత్తలోనే టెక్ మెలకువలను, రహస్య పని విధానాన్ని అలవర్చుకున్నాడు. చలాకీగా, చొరవతో ఎంతటి కఠినమైన పనినైనా చేసేవాడు. నిత్య నిర్బంధంలో శత్రువు ఎదురుపడిన తృటిలో దాడుల నుండి తప్పుకునేవాడు. ఈక్రమంలో ఆకలితో వున్న కామ్రేడ్స్‌కు (మైదాన ప్రాంతంలో సేదతీర్చుకుంటున్న దళం) తెస్తున్న సమయంలో 2020, సెప్టెంబర్ 18 రాత్రి 9 గం॥ల ప్రాంతంలో గ్రేహౌండ్స్ పోలీసులు వారిని పట్టుకొని చిత్రహింసలు పెట్టి, షెల్టర్ పక్కన వున్న పత్తిసేన్లో సిలేటిగూడ వద్ద కాల్చి చంపారు. అసువులు బాసిన కామ్రేడ్స్‌ను కడంబా అడవిలో ఎదురుకాల్పులు జరిగాయని, 19వ తేదిన బూటకపు ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎప్పటిలాగే కట్టుకథలు చెపుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం దాని కావలి కుక్కలైన గ్రేహౌండ్స్ పోలీసులు మీడియాలో ప్రచారం చేశారు. కా. బాదిరావు అమరత్వం ఏరియా, జిల్లా ఉద్యమానికి తీరని నష్టం. అమర వీరుల ఆశయ సాధనలో మనం చివరి వరకు నడవడమే వారికి ఇవ్వాల్సిన నిజమైన నివాళి. అమర వీరులకు జోహార్లు.

## కామ్రేడ్ రాజెకు జోహార్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చెన్నాపురం గ్రామంలోని ఆదివాసి మధ్య తరగతి కుటుంబంలో కా. రాజె జన్మించింది. కా. రాజె తల్లిదండ్రులు మడకం ఉంగీ, బండీ, కా. రాజెకి తల్లిదండ్రులు ఇంటి దగ్గర ముద్దుగా పెట్టుకున్న పేరు మల్లె. కా. రాజె 2019లో మిలీషియాలో చేరి పని చేసింది. కా. రాజె 2 సం॥రాలు మిలీషియాలో పనిచేసి, తర్వాత నాయకత్వ కామ్రేడ్స్‌కు గార్డుగా ఒక సంవత్సరం పని చేసింది. మిలీషియాలో ఉండగా అన్ని పనుల్లో చురుగ్గా పాల్గొనేది. ప్రజలకు రక్షణగా ఉండి పెట్రోలింగ్, సెంట్రీలు నిర్వహించేది. మిలీషియా నిర్వహించే చిన్న చిన్న చర్యల్లో పాల్గొంటూ, మిలటరీ పరంగా డ్రిల్స్ ప్రాక్టిస్ చేస్తూ రాజకీయలను ఎదుటి వారి నుండి నేర్చుకొనేది. అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎప్పుడు ఉత్సాహంగా ఉండేది కా. రాజె పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకుంది. తెలియని విషయాలను తోటి కామ్రేడ్స్‌ని అడిగి నేర్చుకునేది. పార్టీ తనకి అప్పగించిన పనులను చేస్తూ బాధ్యతగా ఉండేది. ఉద్యమ అవసరాల రీత్యా సెప్టెంబర్ 2020లో గుండ్లమడుగు గ్రామానికి వెళ్లినప్పుడు శత్రువు ఏజెంట్ ఇచ్చిన సమాచారంతో సివిల్‌ల్లో ఉన్న కా. రాజెను తనతో పాటు మరో ఇద్దరు కామ్రేడ్స్‌ను పోలీసులు పట్టుకొని చెన్నాపురం అడవిలోకి తీసుకుపోయి తీవ్రంగా చిత్రహింసలు పెట్టి, బూటకపు ఎన్‌కౌంటర్ చేయడంతో అమరురాలైంది.



కామ్రేడ్ రాజె

**"మీ వెచ్చటి నెత్తుటిలోన-ఎరుపెక్కిన ఎర్రజెండా ఆకాశాన**
**రెపరెపమంటూ - చూపించేరు క్రాంతిపంథాన్ని"**



## కా. జోగాల్, కా. లలిత, కా. రాజె అమర్ రహై

**- తులసి**

విప్లవ అగ్రశ్రేణి అనంత శిఖరమా

రగులుతున్న ప్రజా పోరు రాగమా

మెరుస్తున్న ప్రజా యుద్ధ గేయమా

ఓ...ఓ...ఓ...కా. జోగాల్ ఓ...ఓ కా. లలిత..ఓ...ఓ..కా. రాజె

మళ్లీ వస్తాం అని చిరునవ్వుతో మీరు ఊరికి బయలుదేరి

కసాయి మూకల కంట్లో పడి కానరానీ అనంత లోకాలకీ

కమ్యూనిజంకై రక్తాన్ని చిందించారు మీరు

ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో గ్రేహౌండ్స్

కుక్కల చేతిలో చిక్కి పార్టీ ప్రజల రక్షణకై ప్రాణం ఇచ్చిన ధీరులు మీరు

లాల్‌సలాం కా. జోగల్, కా. లలిత లాల్‌సలాం, లాల్‌సలాం

కా. రాజె

నవ సమాజ నిర్మాణం కోసం నులువేచ్చని మీ నెత్తురు దారపోసిన

నూతన తరాలకి బాటలు వేశారు మీరు

ఎంతో కసితో నిలిచారు మీరు

ఓ...ఓ...కా. జోగాల్ ఓ...ఓ..కా. లలిత ఓ...ఓ... కా. రాజె

మీ లక్ష్య సాధనకై బయలుదేరారు ప్రజలంతా

దోపిడీ రాజ్యం కూల్చి కమ్యూనిజం స్థాపించడం కోసం

## కామ్రేడ్ విజేందర్ స్మృతిలో...

- సురేషన్న

తెలంగాణ ఉద్యమంలో తెగువతో పోరాడిన విజేందర్
ఉద్యమాల పల్లె పోరాట ఓనమాలు నేర్చిన విజేందర్
ప్రజాస్వామిక తెలంగాణ సాధనకై గుండెల్ని కూడకట్టి
ఎరుపు దారివై నడిపిన విజేందర్
మనిషి మనిషిగా బ్రతికే బాట కొరకు విజేందర్
విద్యార్థి ఉద్యమంలో విరబూసిన విజేందర్
ఓడితల గ్రామంలో ఇంటికి పెద్ద పోరు బిడ్డ విజేందర్
కష్ట జీవుల రాజ్యం కోసం కథన రంగంలో విజేందర్
తెలంగాణ రాబందులు వెంటాడిన రణరంగం
వీడని విజేందర్
ఈ రాజ్యపు విషపు కోరల్లో చిక్కుకొన్ని
విప్లవంలో విరబూసిన వీరయోధుడు విజేందర్
కామ్రేడ్ విజేందర్ నీ త్యాగం వృథా కానివ్వం
నీ లక్ష్య సాధన కోసం కడదాక పోరాడుతాం.
కామ్రేడ్ విజేందర్ అమర్ రహై!



## కామ్రేడ్ కలుము లలిత (మంగి)

కా. కలము లలిత సుక్మాజిల్లా కుంట ఏరియాలోని బాడశెట్టి గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో 1999లో జన్మించింది. తల్లిదండ్రులు ఇంటి దగ్గర ప్రేమతో పెట్టిన పేరు మంగి. కా. లలితకు ఒక అక్క, తమ్ముడు ఉన్నారు. తర్వాత 2005 సం॥రంలో ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లా, కుక్కనూరు మండలం, బోనగిరి గ్రామానికి బతుకుదెరువు కోసం వలస పోయారు. కా. లలిత 2019లో పార్టీలో భర్తీ అయ్యి మిలీషియాలో పని చేస్తూ చర్ల ఎల్ఓఎస్‌లోకి బదిలీ అయ్యింది. పార్టీ అవసరాల రీత్యా కామ్రేడ్ లలితను మణుగూరు, పాల్వంచ ఏరియాకు బదిలీ చేసింది. దళంలో ఎంతో క్రమశిక్షణతో ఉంటూ పట్టుదలతో పని చేసింది. పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకుంది. కమాండర్ చెప్పిన ప్రతి పనిని ఎంతో బాధ్యతగా చేసేది. శత్రు నిర్బంధంలో ధైర్యంగా పని చేసింది. 2020 సెప్టెంబర్‌లో పని మీద వెళ్లిన కా. లలితను గుండ్లంమడుగు గ్రామంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో గ్రేహౌండ్స్ పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి, చెన్నాపురం అడవిలో బూటకపు ఎన్‌కౌంటర్ చేసి చంపారు.


కామ్రేడ్ మడకం లలిత

**ప్రపంచ విప్లవ పోరాటాలకు-రివిజనిజమే ప్రధాన శత్రువు!**
**అన్ని రకాల రివిజనిజాలను-అంతం చేయడానికి**
**అంకితమైన అమరవీరులకు జోహార్లు!!**

# కామ్రేడ్ మడకం లక్మాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలో, తిప్పాపురం గ్రామ పంచాయితీ, చెన్నాపురం గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో 20 సం॥రాల క్రితం కా. లక్మాల్ జన్మించాడు. కా. లక్మాల్ తల్లిదండ్రులు మడకం ఇడిమే, మడకం జోగాల్‌లకు పుట్టిన ఐదుగురు సంతానంలో నాలుగో వాడు. మొదట బాలల సంఘంలో పని చేసాడు. తర్వాత కొంత కాలం మిలీషియాలో పని చేసాడు. మిలీషియాలో ఉండగా గ్రామ రక్షణలో పాల్గొనేవాడు. శత్రువుపై చేసే చిన్నచిన్న చర్యల్లో పాల్గొన్నాడు. రెండు సంవత్సరాలు మిలీషియాలో పని చేసాడు. తర్వాత మణుగూరు ఎల్‌జీఎస్‌లో ఒక సంవత్సరం పాటు పని చేసాడు. ఎక్కడ పని చేసినా ఆ ప్రాంతంలో ప్రజలు మాట్లాడే భాషను నేర్చుకొని, వారి భాషలోనే మాట్లాడేవాడు. ప్రజలందరితో కలిసిపోయి చాలా చొరవతో ఉత్సాహంగా ఉంటూ అందరిని మాటల్లోకి దించేవాడు. అక్కడ టెర్రయిన్‌పై పట్టు సంపాదించి పైలెట్‌గా ఉండేవాడు. మిలటరీ పరంగా అనేక విషయాలను నేర్చుకునేవాడు. మిలటరీ పరమైన జాగ్రత్తలను పాటించేవాడు. అన్ని సమిష్టి పనుల్లో భాగస్వామ్యం ఉండేటట్లు చూసుకునేవాడు. తను ఉత్సాహంగా ఉంటూ తనతోటి కామ్రేడ్స్‌ను ఉత్సాహంతో ఉంచేవాడు. కా. లక్మాల్ పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకొని, అందరికి చదువు నేర్పేవాడు. ఏ పనినైనా కేంద్రీకరించి, దృష్టిపెట్టి నేర్చుకునేవాడు. కా. లక్మాల్ ఖమ్మంతోగు ఫైరింగ్‌లో భయపడకుండా తప్పించుకున్నాడు. 2020 అక్టోబర్ 18న మణుగూరు ఏరియాలో ముసలమ్మగుట్ట ఎన్‌కౌంటర్‌లో పోలీసులతో హోరాహోరీగా పోరాడుతూ కమాండర్ కా. సుధీర్‌తో పాటు కా. లక్మాల్ అమరుడైనాడు. అమరులకు జోహార్.



**కామ్రేడ్ మడకం లక్మాల్**



బతకదు బదిలీ కియన్న మైదే

కామ్రేడ్స్ జీవపోహ్‌తోరు

ఒక లక్ష్యంతో మనలు పురకీయన మంత్త

మీకు చూడడానికి వచ్చిన జనం

మీరు విడిసిన ఎర్ర బాటల్లో పోరు కెరటాలై

కదులుతామని శపథం పూనుతున్నారు.

కామ్రేడ్స్ జోగ దాదాకీ జోహార్లు

నువ్వు వచ్చే ఎర్రని దారుల్లో

నిన్ను చూసిన చెల్లెలు అక్కా తమ్ముళ్లు

ఎదురు చూస్తున్నారు. పోరాట వీరుని రాకకై

నీవు జనతన విముక్తికై ప్రతి ఇంటి బిడ్డవై

పోరాడిన జోగన్నవై

జన్‌మిలీషియా యువతీ యువకులకు రాజకీయాలు

నేర్పిన వాడివి.

పీడిత జనానికి అప.

దోపిడీ భూస్వాములకి పిడిబాకూలవై

కామ్రేడ్ జోగన్న అమరహై.

ఈ కుళ్లీపోయిన వ్యవస్థతో పోరాడుతూ ఎర్రపువ్వులయ్యారు

ఇక్కడున్న ఖనిజ సంపద కార్పొరేట్ గుత్త పెట్టుబడి దారులకు దోసిపెట్టే

టీఆర్ఎస్, బీజేపీ రాజ్యం ప్రజలకు పార్టీకు అండగా లేకుండా

దాడులు చేస్తూ పీడిత ప్రజల ముద్దు బిడ్డలను పొట్టన పెట్టుకుంది

కదా మహేష్ కా. జోగ కా. లలిత కా. రాజెలు ఎందరో

పుట్టుకొస్తారు

ఆపరేషన్ సమాధాన్‌ను సమాధి కట్టడానికి మొక్కవోని

పోరాట ధీక్షతో చివరి నెత్తుటి బొట్టు వరకు పోరాడుతాం

## కా.సోడి జోగాల్ స్మృతిలో...

**– సంతు**

కాటేపాడు గ్రామంలో

ఓ అడవిల్లో జాబూరు జాబూరు అడవి ఎందుకు

ఎర్ర ఎర్రగా అయింది.

పోరాత్త ఫిట్టే మిరి మిరి కేయామింత్తే

అమ్మ నాన్న తమ్ముడు అన్న చెల్లె బిడ్డను

విడిచి జనతన మైదే జీవ దాయన జోమూ

ఎండా వర్షం తెలియకుండా

నడుసుకుంటు ఆదివాసి



# తెలంగాణ ఉద్యమ యువ కిరణం కా. భిక్షపతి (విజేందర్) కి విప్లవ జోహార్లు

కామ్రేడ్ మ్యాదరి భిక్షపతి (విజేందర్) శత్రువు కలిపిన విషాహారం తిని, 2021, జనవరి 19న సాయంత్రం 6 గం॥లకు తన తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ విజేందర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలం, ఒడితెల గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో తల్లిదండ్రులు మ్యాదరి సమ్మక్క, ముత్తయ్యల నలుగురు సంతానంలో రెండవ వాడిగా జన్మించాడు. కామ్రేడ్ భిక్షపతికి ఒక అక్క, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. కా. భిక్షపతి డిగ్రీ వరకు చదువుకున్నాడు. విద్యార్థి దశ నుండే ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యంగా, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా నిరుద్యోగ సమస్య, విద్యార్థుల సమస్యలు పరిష్కారము కాలేదు. ప్రజాస్వామిక తెలంగాణ నినాదంతో మళ్ళీ గలమెత్తటం ప్రారంభించాడు. యువజన సంఘంలో, బంధుమిత్రుల కమిటీలలో ఉంటూ టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలు కొనసాగించాడు. కామ్రేడ్ విజేంధర్ నూతన వ్యవస్థ రాకుండా పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఆలోచించి, తన బావ అమరుడు సింగరేణి ఆర్గనైజర్ కామ్రేడ్ బండారి రఘుపతి బాటలో నడవాలని, విప్లవ మార్గాన్ని ఎంచుకున్నాడు.



కామ్రేడ్ విజేందర్

2018లో మావోయిస్టు పార్టీ, పీఎల్‌జీఏ లోకి భర్తీ అయ్యాడు. సైద్ధాంతిక, రాజకీయ జ్ఞానాన్ని పెంచుకొంటూ, మిలిటరీ ట్రైనింగ్‌ను పొందుతూ మొదటగా దళంలో టీచర్ బాధ్యతలను నిర్వహించాడు. అందరికీ చదువు నేర్పాడు. ఏ పని చెప్పిన ఎంతో బాధ్యతగా చేసేవాడు. 2019లో ఏటూర్‌నాగారం–మహదేవ్‌పూర్ దళానికి పార్టీ బదిలీ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయటానికి, ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ, తీవ్ర నిర్బంధంలో ఎలాంటి ఊగిసలాట లేకుండా ఉద్యమ అభివృద్దే ధ్యేయంగా పట్టుదలతో పని

చేశాడు. ధైర్య, సాహసాలతో శత్రువు చేసిన అనేక దాడుల నుండి తృటిలో తప్పించుకున్నాడు. 2021, నవంబర్ 10న ఉదయం 9గం॥లకు పెద్దంపేట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో దళం కామ్రేడ్స్‌తో పాటు శత్రువుపై కాల్పులు చేస్తూ క్షేమంగా రిట్రీట్ అయ్యారు. కామ్రేడ్ విజేందర్‌ను రాబోయే మీటింగ్‌లో ఏసీయమ్‌గా ప్రమోట్ చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించుకున్నది. తెలంగాణ ఉద్యమంలో ఎదుగుతున్న కామ్రేడ్స్‌లో కామ్రేడ్ భిక్షపతి ఒకరు.

శత్రువుతో పోరాడుతూ, సాహసోపేతంగా తప్పించుకుంటున్న దళాన్ని నిర్మూలించటానికి, శత్రువు విష ప్రయోగం చేశాడు. నమ్మిన వ్యక్తే ద్రోహిగా మారి, విషాహారాన్ని దళానికి చేరవేయగ దాన్ని తిన్న కామ్రేడ్ భిక్షపతి తీవ్ర అనారోగ్యానికి గురై 2021, జనవరి 19న సాయంత్రం 6గం॥కు తుదిశ్వాస విడిచాడు.

కామ్రేడ్ విజేందర్ మరణం జేయమ్‌డబ్ల్యూపీ ఉద్యమానికి, తెలంగాణ ఉద్యమానికి తీవ్ర నష్టం. కామ్రేడ్ విజేందర్ కామ్రేడ్స్ అందరికి ఎంతో ఆదర్శంగా ఉండేవాడు. విప్లవ యువకిరణం నేలరాలిపోవడం చాలా బాధాకరమైనది. కొనసాగుతున్న ప్రజా ఉద్యమం తప్పకుండా కామ్రేడ్ విజేందర్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. వేల విప్లవ కిరణాలను సృష్టిస్తుంది. విప్లవ కారుల మరణం వృధా కాదు – అంతిమ విజయం ప్రజలదే. కామ్రేడ్ విజేందర్ ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం.

## కామ్రేడ్ ఐతు (ప్రభాకర్)

కామ్రేడ్ ప్రభాకర్ ముఖ్యమైన పనులను నిర్వహిస్తుండంతో కుట్రపన్నిన టీఆర్ఎస్ ప్రభుత్వం, పోలీసులు ప్రభాకర్‌ను ఎలాగైనా ఖతం చేయాలని పథకం వేసుకున్నారు. 2020 సెప్టెంబర్ 7వ తేదిన నమ్మిన వాళ్ళ ద్వారా కబురు పంపి దారిలో పోలీసులు మాటు వేసుకొని ఉండి కామ్రేడ్ శ్రీనుతో పాటు కామ్రేడ్ ప్రభాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి, బూటకపు ఎన్‌కౌంటర్‌లో పూసుగుప్ప-వద్దిపేట గ్రామాల మధ్య హత్య చేశారు.

కామ్రేడ్ ప్రభాకర్ అసలుపేరు మడకం ఐతు. ఇతని స్వగ్రామం రాంపురం, ఊసూరు బ్లాకు, బీజాపుర్ జిల్లా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రం. ప్రభాకర్ చిన్నతనం నుండే బాలల సంఘంలో పనిచేస్తూ పెద్దవాడు అయిన తరువాత మిలీషియాలో పని చేశాడు. మిలీషియాలో ఉంటూ ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఏమి ఉండదని తన లాంటి యువతరం పీఎల్‌జీఏలోకి భర్తీ



దుఃఖం కళ్ళలో కన్నీరు ఏరులై ఎన్నో ఎన్నో జ్ఞాపకాలు
మోవున్నం అందరిని దుఃఖంలో ముంచే నిశబ్ధం
అమరులు లేరని దుఃఖం వర్గ కసితో ఓచేత్తో కన్నీరు మరో
చేత్తో తుపాకి మహేష్ మనం అనుకున్న కాకుల కబురు
నిజమే నిరాయుధంగా పోరాడి మోసపు దాడిలో మనవాళ్ళు
నేల రాలినారు ఇంతకు ఎవరు అయ్యి ఉంటారు.
రమేష్ చెప్పుతున్న ఛతీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దు చెన్నాపురం
అడవిలో గ్రేహౌండ్స్‌తో ముగ్గురు నక్సల్స్ మరణించారు
పోరులో చిత్రహింసలకు ఓర్చుకున్న
మృత్యువుతో పోరాడుతూ అసువులు బాసారు.
కమాండర్ కా. జోగ కా. లలిత కా. రాజెలు అంటు మహేష్
పాపం ఎక్కడో పట్టుకొని ఇక్కడ తెచ్చి ఎన్‌కౌంటర్ కట్టుకథ
అల్లిన రాజ్యం

చిన్న పిల్లలు రాజె లలిత మనం విడిపోయే ముందు వచ్చారు.
అనుకున్న లక్ష్యాన్ని ముందే చేరుకున్నారు
లలిత, రాజె సమాజంలో గ్రామంలో జరుగుతున్న పితృస్వామ్యానికి
వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో మహిళలకు కూడా సమాన
హక్కులు కావాలి అంటూ
మహిళను అణచి పెట్టిన దోపిడీ రాజ్యంకు వ్యతిరేకంగా సమసమాజ
నిర్మాణంకై

నినాధంతో ప్రతిజ్ఞ ఉద్యమ నిర్మాణానికై

మరి మన వాళ్ళకి ఎమైన జరిగిందా మహేష్

మనకు తెలిసేది సాయంత్రం రేడియో ద్వారా

నిజమే కానీ మన వాళ్ళకి ఏం జరగకూడదు. అని

మా అభిప్రాయం అయిన అనుకోకుండా జరిగిందానికి

ఎవరు ఆపలేంగా అవును రమేష్ మనం మనోల్లతో ఉన్నప్పుడు

అనుకున్న సంభాషనలు గుర్తుకు వస్తుంటాయి.

మన పెద్దవాళ్ళు మరీ మరీ చెప్పిన జాగ్రత్తలు

ఉద్యమం మళ్ళీ నష్టపోవద్దు ఎంత జాగ్రత్తలు తీసుకున్నా అనివార్య

పరిస్థితిలో జరగడం ఎవరం ఊహిస్తాం.

హెూరా హెూరీ పోరులో ఏవరిది పై చేయి అయితే వారిదే

విజయం

నిజమే మహేష్ మనం ప్రతి పోరాటం దోపిడీకి వ్యతిరేకంగా

చేస్తున్నాం అంటూ దోపిడీ సైన్యం ఇటు పేదల ప్రజా సైన్యం

దోపిడీ సమాజాన్ని కూలదోసి నూతన సమాజాన్ని నిర్మించడంలో

ఎందరో వీరులు వీరవనితలు త్యాగం చేస్తూనే ఉంటున్నారు

రమేష్ రేడియో అన్ చేయి 7.10గం. అయింది.

అవును కామ్రేడ్స్ అందరం వినాలి. రాండి అయ్యో జరిగిపోయింది

అందుకే కాకులు గుంపు మా వెంట అమరుల అమరత్వ కబురు



కావాలని నిర్ణయించుకున్నాడు. 2006 సం. పార్టీలో పూర్తి కాలం పనిచేయడానికి భర్తీ అయ్యాడు. మొదట దళ సభ్యుడిగా, గార్డ్‌గా పని చేశాడు. 3 సంవత్సరాల తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళిన తరువాత కూడా శత్రువుకు లొంగిపోకుండా గ్రామ సంఘంలో ఉండి పని చేయుటం మొదలుపెట్టాడు. ప్రభాకర్‌కున్న అనుభవంతో గ్రామ మిలీషియా కమాండర్‌గా ఉంటూ పోలీసుల కూంబింగ్‌ను ఆపడానికి సెంట్రీలు నిర్వహిస్తూ ప్రజలకు, ఆర్‌పీసీ లకు తన వంతు కర్తవ్యంగా రక్షణ కల్పించాడు. కామ్రేడ్ ప్రభాకర్‌కు భార్య, ఒక కొడుకు, బిడ్డ ఉన్నారు.



కామ్రేడ్ ఐతు (ప్రభాకర్)


తెలంగాణ బార్డర్‌లో ఇతని గ్రామం ఉ ఒడడంతో బయటి నుండి వచ్చిపోయే వాళ్ళకు షెల్టర్ ఇచ్చేవాడు. సమస్యలు ఉన్న బయటి ప్రజలు, ప్రభాకర్ ద్వారానే పార్టీకి సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకొనే వాళ్ళు. ప్రభాకర్ దళానికి వారధిగా ఉండి ఎన్నో పనులు నిర్వహించాడు. ఈ విధంగా బార్డర్‌లో మావోయిస్టు పార్టీకి ప్రభాకర్ కేరాఫ్ అయ్యాడు.

ప్రభాకర్‌కు ఏ పని అప్పగించిన ఎంతో బాధ్యతగా, వేగంగా చేసేవాడు. శత్రువు ప్రతి కదలికను నిరంతరం దళానికి అందించేవాడు. దీనితో కుట్ర పన్నిన శత్రువు ప్రభాకర్‌ను హత్య గావించడంతో మనం ఒక ముఖ్య శక్తిని కోల్పోయాం. తీవ్రమైన నష్టం జరిగింది. అతని స్థానాన్ని వెంటనే భర్తీ చేయలేము. అయితే ప్రజాశక్తి చాలా గొప్పది. ఇలాంటి నష్టాలను తిరిగి పూరిస్తుంది. శత్రువును నిర్మూలిస్తుంది. చివరికి ప్రజా రాజ్యాన్ని నిర్మిస్తుంది. కామ్రేడ్ ప్రభాకర్‌కు జోహార్లు.

***గెలిస్తే బ్రతుకు పంట పండిస్తాం***
***చస్తే ఎరువవుతాం***
***రెండూ మా కిష్టమే***
***మా భూమికి లాభమే***

# కామ్రేడ్ మేర మల్లేషంకు విప్లవ జోహార్లు

కామ్రేడ్ మేర మల్లేషం స్వంత గ్రామం అంతక్కపేట. పాత కరీంనగర్ జిల్లాలో ఉంది. (ప్రస్తుతం సిద్ధిపేట జిల్లాలోకి వచ్చింది.) హుస్నాబాద్ ప్రాంతం–అమరుడు ప్రభాకర్‌రావు పోరాడిన గడ్డ. తెలంగాణ సాయుధ పోరాటం కాలంలో ప్రభాకర్ నాయకత్వం క్రింద ఆ ప్రాంతంలో తీవ్రమైన వర్గ పోరాటం జరిగింది. గ్రామ గ్రామాన అప్పటి జ్ఞాపకాలు ప్రజలు గుర్తు చేసుకుంటారు. ఈ ప్రభావం కామ్రేడ్ మల్లేషం మీద పడింది.



కామ్రేడ్ మేర మల్లేషం

తెలంగాణ సాయుధ పోరాటం విరమణ తర్వాత సిపీఐ ఆ ప్రాంతంలో పని కొనసాగించింది. కామ్రేడ్ మల్లేషం–భారత కమ్యూనిస్టు పార్టీలో గ్రామ కార్యకర్తగా 1978సం. వరకు పని కొనసాగించాడు.

నక్సల్బరీ, శీకాకుళ విప్లవోద్యమాల సెట్ బ్యాక్ తర్వాత తెలంగాణ ప్రాంతానికి పార్టీ విస్తరించింది. కరీంనగర్ జిల్లాల్లో 1978లో వచ్చిన జగిత్యాల–సిరిసిల్ల పోరాటాల ప్రభావంతో కామ్రేడ్ మల్లేషం మన పార్టీ సానుభూతి పరుడుగా అయినాడు. కుటుంబం పూర్తిగా పార్టీ షెల్టర్‌గా మారింది. గ్రామంలో ధర్జీ పని చేస్తూ ప్రజలను, యువతను, మహిళలను పోరాటాలలోకి వచ్చే విధంగా ప్రోత్సహించేవాడు. మన ఉద్యమం ప్రారంభ కాలంలో–కుటుంబం పూర్తిగా సహకారంగా ఉండేది. తన కూతురు అయిన అమరావతిని పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి పంపించాడు.

కామ్రేడ్ మేర మల్లేషం (90 సంవత్సరాల వయసు) అనారోగ్యంతో 2020 సంవత్సరంలో చనిపోయాడు. కరీంనగర్ జిల్లా పార్టీకి అత్యంత నమ్మకంగా ఉంటూ – ప్రారంభ కాలంలో ఎంతో కృషి సల్పాడు. మైదాన ప్రాంతంలో–ధర్జీ పని చేస్తూ నమ్మకమైన పార్టీ సానుభూతి పరుడుగా ఉంటూ ప్రజలతో విస్తృత సంబంధాలను కొనసాగించాడు. కామ్రేడ్ మేర మల్లేషంకు ప్రజావిముక్తి సంపాదక మండలి శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. ఆయనకు విప్లవ జోహార్లు. కుటుంబానికి సంతాపం తెలియ చేస్తుంది.



2019లో జరిగిన రాష్ట్ర మహాసభలో జిల్లా నుండే రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యాడు. రాష్ట్ర కమిటీ ఆర్థిక అవసరాలకోసం తన శక్తి మేరకు కృషి చేసేవాడు. రాష్ట్ర కమిటీలో ఆధారపడదగిన కామ్రేడ్‌గా ఎదిగాడు. వేలాద్రి కృషి వల్ల పార్టీ సభ్యులుగా కొందరు ఎదిగారు. వేలాద్రి ఇంటిలోను ఆదర్శాలకు కట్టుబడి ఉన్నాడు. కొడుకును, కూతుర్లను సమానంగా చూశాడు. కాబట్టి కూతుర్లు కూడా ఆయన స్తూపం నిర్మాణం కోసం కృషి చేశారు. ఆయన ఆదర్శాలపట్ల గౌరవాన్ని ప్రదర్శించారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తమ వంతు కృషి చేస్తామన్నా వేలాద్రి స్తూపాన్ని సంఘ బాధ్యులు 2021 ఆగస్టులో ఆవిష్కరించారు. వేలాద్రి అమరత్వం రైతాంగ ఉద్యమానికి తీరనిలోటు. ఆయన ఆశయాల కోసం దృఢంగా ముందుకు సాగడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి.

## అమరుల స్మృతిలో కవితలు

### చెన్నాపురం అమరుల జ్ఞాపకార్థం

– వర్గీస్

కాకులు కావు కావు మంటున్నాయి

ఏమైన కబురా కామ్రేడ్స్ ఏమో  కాకులు ఎప్పుడు అంతేలే

కబురని ఏట్లా నమ్ముతాం

రమేష్ ఇవాళ ఎందుకో మన వెంట కావు కావు అంటూ

ఖాకీల గుంపు మాట మాటకు ప్రతి అడుగుకు ప్రశ్నలే


మన వాళ్ళు మనం ఒక్క లక్ష్యంతో పార్టీ కర్తవ్యాలతో

తెలంగాణ అంతటా ఉద్యమ పునర్నిర్మాణంకై

బయలుదేరాం పిడికిలెత్తి రెడ్ సల్యూట్స్‌తో హోరెత్తిన

# రైతాంగ నాయకుడు కామ్రేడ్ బండారు వేలాద్రికి జోహార్లు

కామ్రేడ్ వేలాద్రి సూర్యపేట జిల్లా, నడిగూడెం మండలం, రామాపురం గ్రామంలో 2020 ఆగస్టు మొదటి వారంలో గుండెపోటుతో మరణించాడు. వేలాద్రికి భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పార్టీకి ఆయన 2016లో పరిచయమయ్యాడు. అప్పటి నుండి కా. వేలాద్రి పూర్తిగా ఉద్యమం కోసమే సమయం కెటాయించి పనిచేశాడు. ఆయన అమరుడుకావడంతో కడసారి చూపుకోసం ప్రజలు జనసంద్రమై కదిలివచ్చారు.



కామ్రేడ్ బండారు వేలాద్రి

వేలాద్రి దాదాపు 20 ఏండ్లుగా విప్లవ పార్టీలతో కలసి, రైతాంగం కోసం పోరాడాడు. అయితే ఆయనలోని మిలిటెంట్ స్వభావాన్ని అర్థం చేసుకోలేని రివిజనిస్టు పార్టీలతో ఆయన ఉండలేక పోయాడు. ఆయనని ఆవేశపరునిగా, దుందుడుకువాదిగా చూసేవారు. అప్పటి నుండి చనిపోయో వరకు ఆయన ఎంతో సంతోషంగా దృఢ విశ్వాసంతో పార్టీ కోసం పనిచేశాడు. స్థానికంగా ఉన్న రైతాంగ సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తెచ్చేవాడు. ఈ క్రమంలోనే 2018లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తన గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా సాగు నీరందించాలనీ పోరాడాడు. ఈ పోరాటం ఫలితంగా ఈ ప్రాజెక్టుకు సర్వే జరిపి నిధులు మంజూరు చేసింది. దీనికి వేలాద్రి పేరు పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నడగూడెం మండలంలో 190 సర్వే నెంబర్‌లో చాల సంవత్సరాలు ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న పేదలకు పట్టాలు లేవు. 3 గ్రామాలను కలుపుకొని ఉన్న ఈ సర్వే నెంబర్ భూమిని సర్వే జరిపి పట్టాలు ఇవ్వాలని వేలాద్రి పోరాడాడు. అనేక సార్లు కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు జరిపాడు. ఫలితంగా ప్రభుత్వం సర్వే జరిపి వాస్తవ సాగుదారులను గుర్తించింది. కాని పట్టాలు అందవల్సి ఉంది. ముఖ్యంగా వీరంతా దళితులు. వీరందరితో కా. వేలాద్రి ఎంతో కలిసిపోయేవాడు.



# ప్రజల డాక్టర్ అలెం కిరణ్ కుమార్‌కు విప్లవ జోహార్లు!

అలెం కిరణ్‌కుమార్ 35 సం.రాల యువ డెంటల్ డాక్టర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాఘుబోయినగూడెం. ప్రజా వైద్యుడుగా వందలాది మంది ప్రజలకు దంత వైద్యాన్ని అందించాడు. ఈ క్రమంలో ప్రజల ద్వారా మావోయిస్టు పార్టీకి పరిచయం అయ్యాడు. సమసమాజం కోసం, దోపిడీ లేని వ్యవస్థ కోసం పని చేస్తున్న గెరిల్లాలను తాను ఎంతో ప్రేమించాడు. తనవంతు సేవను గెరిల్లాలకు అందించడానికి నిర్ణయించుకున్నాడు. వందలాది మంది గెరిల్లాలకు దంత వైద్యాన్ని అందించి, గెరిల్లాల మన్ననలను అందుకొని, గెరిల్లా డాక్టర్‌గా పేరు తెచ్చుకున్నాడు. గెరిల్లాల వద్దకు వచ్చి, ట్రీట్‌మెంట్ చేసి పోతున్న క్రమంలో అరెస్టు కాబడి, ఉపా చట్టం క్రింద ఖమ్మం జైళ్ళో బంధించబడ్డాడు.



కామ్రేడ్ అలెం కిరణ్ కుమార్

అయినా కిరణ్ కుమార్ నిర్బంధానికి భయపడకుండా ధైర్యంగా వున్నాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా పార్టీ పిలుపును అందుకొని మళ్లీ దళాల వద్దకు వచ్చి వైద్యం అందించాడు. దంత వైద్యం ఎలా చేయాలో గెరిల్లా డాక్టర్లకు నేర్పించాడు. డాక్టర్ కిరణ్ అందించిన వైద్యంతో మా గెరిల్లా డాక్టర్లు స్వతహాగానే ఈ రోజు వందలాది మంది గెరిల్లాలకు, జనతన సర్కార్లలోని ప్రజలకు దంత వైద్యాన్ని అందిస్తున్నారు. అలాంటి సేవ దృక్పథం, మానవ సేవ, నిస్వార్థ బుద్ధి కలిగిన యువడెంటల్ డాక్టర్ కిరణ్ జనవరి 20వ తారీకున రాఘుబోయినగూడెం నుండి ఇల్లెందుకు వస్తుండగా సుభాష్ నగర్ ఆల్‌మైటి ఫంక్షన్ హాల్ వద్ద కారు ఢీకొనడంతో అక్కడికక్కడే

మృతి చెందాడు. అలెం కిరణ్ హఠాత్ మరణానికి మా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర విచారాన్ని తెలియజేస్తున్నది. డాక్టర్ కిరణ్ కుమార్ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నది. డాక్టర్ కిరణ్ సేవలను ప్రజలు, గెరిల్లాలు ఎన్నటికీ మరచిపోరని చిరకాలం జ్ఞాపకం ఉంచుకుంటారని తెలియజేస్తున్నాం.

## ఇంద్రవెల్లి అమరవీరుడు కామ్రేడ్ జుగునక జగదిరావు (గ్రామ పార్టీ సెల్ కార్యదర్శి)కు విప్లవ జోహార్లు

కా. జుగునక జగదిరావు 1981లో ఏప్రిల్ 20న జరిగిన ఇంద్రవెల్లి భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో ఆదివాసీ విప్లవ రైతుకూలీ సంఘం తరపున పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఇంద్రవెల్లి కాల్పుల్లో ఎడమ కాళు గాయాలతో బయటపడి, ఎన్నో బాధలు అనుభవించి, చివరి వరకు విప్లవోద్యమాన్ని అంటిపెట్టుకొని ఉన్నాడు. తన కుటుంబం అంతా పార్టీకి సేవలు అందించారు. దళాన్ని సురక్షితంగా కాపాడినాడు. కా. జుగునక జగదిరావు అదిలాబాద్ జిల్లా, ఇంద్రవెల్లి మండలం, దశ్నాపూర్ గ్రామంలో పుట్టాడు. అక్కడే పెరిగాడు. బ్రతకడానికి సిరికొండ మండలం వాయుపేట గ్రామ పంచాయితీలోని భీంపూర్ గ్రామంలో బ్రతుకుతున్నాడు. ప్రస్తుతం 65 సం. వయస్సు, అనారోగ్యంతో 20 నవంబర్ 2020నాడు తుది శ్వాసవిడిచాడు. కా. జగదిరావు గ్రామపార్టీ సెల్ కార్యదర్శిగా ఉంటూ మరణించాడు. వారి కుటుంబానికి కోమురం భీం-మంచిర్యాల డివిజన్ కమిటీ తీవ్ర సంతాపం తెలియచేస్తుంది.

కామ్రేడ్ జుగునక జగదిరావు



## కామ్రేడ్ కంపె దేవేందర్‌కు విప్లవ జోహార్లు

తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి (ఉమ్మడి వరంగల్) జిల్లా, భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో మధ్య తరగతి కుర్మ గొల్ల (యాదవ) కుటుంబంలో కామ్రేడ్ కంపె దేవేందర్ జన్మించాడు.



కామ్రేడ్ కంపె దేవేందర్

తల్లిదండ్రులకు నలుగురి సంతానంలో కా. దేవేందర్ అందరికంటే చిన్నవాడు. ఇద్దరు అక్కలు, ఒక అన్న ఉన్నాడు. చిన్నవాడయిన దేవేందర్‌ను అందరు ఎంతో ప్రేమగా చూసుకొనేవారు.

నాగారం గ్రామంలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. నాగారం గ్రామం మహాదేవ్‌పూర్ ఏరియాలో మన పార్టీకి బలమైనది. అక్కడ మన పార్టీతో పాటూ ఇతర ఎంఎల్ పార్టీల ప్రభావం కూడ ఎక్కువగానే ఉండేది. అలాంటి సమయంలోనే కా. దేవేందర్ మన పార్టీకి పరిచయం అయ్యాడు.

ముందుగా ఆర్‌వైఎల్‌లో పని చేశాడు. తర్వాత క్యాంపెయిన్ బ్యాచ్‌లో ఉంటూనే ఏఆర్‌డీ (ఏరియా రక్షణ దళం)లో పని చేశాడు. ఏఆర్‌డీలో ఉంటూ పార్టీ పిలుపును అందుకొని నిరసన, విధ్వంస కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడు.

కా. దేవేందర్‌కు 2004లో పెళ్లి జరిగింది. తరువాత పార్టీ సానుభూతి పరునిగా ఉంటూ 2006 వరకు పనిచేశాడు. 2006 నుండి 2018 వరకు పార్టీ అతన్ని కాంటాక్ట్ చేయలేదు. (పరిచయం ఉన్న కామ్రేడ్స్ లేని కారణంగా) 2018లో మళ్లీ కాంటాక్ట్ లోకి వచ్చాడు.

అప్పటికి కా. దేవేందర్‌కు ఇద్దరు పిల్లలు. ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఈ 4 సంరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ అతనికి అప్పగించిన పనులను చేస్తూ వచ్చాడు. మే 11, 2021న కా. దేవేందర్ కరోనా మహమ్మారితో తుది శ్వాస విడిచాడు. కష్టకాలంలో పార్టీకి నమ్మకమైన సానుభూతిపరుడుగా తన కృషిని కొనసాగించాడు. ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం తెలియచేస్తుంది.

కా. కంపె దేవేందర్ అమర్ రహే!